నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 10 మార్చి 2026









## వంద పడకల ఆసుపత్రిలో పదివేల జీతం అధికారి దర్బార్

**- సార్‌కి ఏ అధికారి అన్నా లెక్కలేదు....**

**- చేసేది సెక్యూరిటీగా.... పెత్తనం మాత్రం మేనేజ్మెంట్ అధికారిగా....**

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** ఎక్కడైనా ఎప్పుడైనా ఎవరు ఏ పని చేయాలో ఆ పని చేయాలి... ఆ పనికి తగ్గ గుర్తింపు ఉండాలి... కానీ రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంటుంది. ఆసుపత్రిలో సెక్యూరిటీ స్థాయి వ్యక్తి హాస్పిటల్ మేనేజ్మెంట్ అధికారి లాగా ప్రవర్తిస్తుంటాడు. ఈ సార్‌కి ఏ అధికారి అయినా, విలేకరైన మరెవరైనా లెక్క ఉండదు. వారిని ఖాతర కూడా చేయడు... నేను పలానా అధికారిని అని చెప్పిన ముందు నీ గుర్తింపు కార్డు చూపించు అనే అంతటి స్థాయి అధికారి ఆయన.... ఆయనకు ఆయన చేస్తున్న పనికి తగ్గ యూనిఫామ్

మిగతా 2లో



## గంగాపురంలో అంతుచిక్కని భూ ఆక్రమణలు

**-ఒకే భూమి అనేకమంది పేర్లతో**

**-బ్యాంకులలో తాకట్టు**

**-లక్షల్లో రుణాలు**

**-చెరువులు కాలువలు దారులు ఆక్రమణ**




**కలకడ,మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కలకడ మండలం గంగాపురంలో అంత చిక్కని ఆక్రమణలు జరిగాయని నిరుపేదలకు చెందాల్సిన ప్రభుత్వ భూమిని చెట్టు,గుట్టలను భూస్వాములు ఆక్రమించు కొని స్మశాన వాటికలకు కూడా స్థలం లేకుండా చేశారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని టిడిపికి కంచుకోటగా ఉన్న గంగాపురం పంచాయతీలో గత సర్పంచులు టిడిపి అధ్యక్షులు నాయకులు వారికి తోచిన విధంగా అధికారుల వద్ద పనులు చేయించుకున్నట్టు జిల్లా కలెక్టర్‌కు మండల తాహసిల్దార్ కు ఫిర్యాదు చేయడమే కాక వర్గ విభేదాలతో ఆక్రమణలను ప్రశ్నించే వారిపై కేసులు నమోదు చేయడానికి పరస్పరం ఫిర్యాదులు చేశారు.

**వివరాలు ఇలా ఉన్నాయి..** కలకడ మండలంలోని గంగాపురంలో 10 ఎకరాల భూమి మింగేసిన తిమింగలం అంటూ పోస్ట్ పెట్టిన టిడిపి నాయకులు. దీంతో మరిన్ని ఆక్రమణలు లభిస్తాయని ఆక్రమణ దారుల్లో పెరుగుతున్న ఆందోళన సర్వేనెంబర్ 131-ఎ ,133-బిలో దాదాపు పది ఎకరాల ప్రభుత్వ భూమికి పెద్దలు పట్టాలు పొందారని ఒకే ఇంట్లో అనేక మందికి పట్టాలు మంజూరు చేయడమే గాక గ్రామంలో నిరుపేదలకు సెంటు భూము లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకే భూమి అనేక మందికీ ఆన్లైన్ చేసారని సాగు భూమి విస్తీర్ణం లేకపోయినా ఆన్లైన్లో మాత్రం

మిగతా 2లో

## ఆ అధికారి తలుచుకుంటే ఎవరి స్థలమైన రిజిస్టర్ చేస్తాడు..!

**-బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలోబాగోతం..**

**-ఆ కార్యాలయంలో ప్రైవేటు వ్యక్తుల దందా..**







**బద్వేల్ మేజర్ న్యూస్:** బద్వేల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఆ అధికారి అనుకుంటే ఎవరి స్థలమైన వారుకోరిన మేరకు అక్రమ రిజిస్టర్ ఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే బద్వేల్ పట్టణం శాస్త్రినగర్ చెందిన

మిగతా 2లో






## హెచ్.పి.వి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు అడ్డుకట్ట

**-జాయింట్ కలెక్టర్ నిధి మీనా**




**కడప టౌన్, మేజర్ న్యూస్:** మహిళల్లో గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ ను నివారించుటకు వై.ఎస్. ఆర్.జిల్లాలో "14 సంవత్సరముల వయసు గల బాలికలకు" హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమం ఈనెల 12 వ తేదీ నుండి అమలు అవుతుందని జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో సోమవారం లైన్ డిపార్ట్మెంట్ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ నిధిమీనా తెలిపారు. జిల్లాలోని 14 సంవత్సరాల బాలికలు తప్పకుండా హెచ్.పి.వి. వ్యాక్సిన్ వేసుకోవాలని చెప్పారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు హెచ్.పి.వి. వ్యాక్సిన్ కార్యక్రమం జిల్లాలో ఈనెల 12న ప్రారంభించి "మూడు నెలల" వరకు హెచ్.పి.వి.వ్యాక్సిన్ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 16826 మందిని 14 సంవత్సరంల గల బాలికలను హెచ్.పి.వి టీకా వేయుటకు ఏ.ఎన్.ఎం, ఆశాల ద్వారా ఇప్పటికే సర్వే ద్వారా గుర్తించడం జరిగినదని తెలిపారు.హెచ్.పి.వి వ్యాక్సిన్ ఇప్పటికే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు,పట్టణ ఆరోగ్య కేంద్రాలకు పంపడం జరిగినదన్నారు. 14 సంవత్సరంల గల బాలికల తల్లిదండ్రులకు, టీచర్స్‌కు, అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలు, ఏ.ఎన్.ఎం,లు 14 సంవత్సరాల

మిగతా 2లో

## భవిష్యత్తు కోసం టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి

**-డాక్టర్ జయప్రకాశ్ నారాయణ్...**

**వై.వి.యు,, పెండ్లిమర్రి, మేజర్ న్యూస్:** మీ కళ్ళ ముందు అద్భుతాలు జరగాలన్న, మీరు అందమైన లోకంలో బ్రతకాలన్న మీభవిష్యత్తు అద్భుతంగా ఉండాలన్న. ధైర్యం ముందుచూపు మీకు ఉండాలంటే కొత్త విషయాలు నేర్చుకుని అవసరాలకు అన్వయించుకునే నేర్పరితనం అలవాటుగా చేసుకోవాలని ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాంకులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రవిశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణ్ అన్నారు.యోగివేమన విశ్వవిద్యాలయం 21వ, వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల 21వ వార్షికోత్సవం విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ గ్రంథాలయ

మిగతా 2లో



సూర్య www.suryaa.com



## ఆ అధికారి తలుచుకుంటే ఎవరి స్థలమైన రిజిస్టర్ చేస్తాడు..!

**(మొదటి పేజీ తరువాయి)**సముద్రాల వెంకట సుబ్బారావు కిబద్వేల్ సబ్ డివిజన్ గోపవరం మండలం గ్రామం సర్వే నెం. 128/4 విస్తీర్ణం య.0.53 సెంట్లు ఇంటి స్థలాన్ని జిపిఏ ఏజెంట్ కొలిశెట్టి సత్యనారాయణ ద్వారా మురారిశెట్టి వెంకటేశ్వర్లు తేదీ 05.09.2018 రిజిస్టర్‌ను చేసిన భూమిని మరల అదేభూమి తనదంటూ మురారిశెట్టి వెంకటేశ్వర్లు తన కోడలికి రిజిస్ట్రేషన్ చేయాలని బద్వేల్ సబ్ రిజిస్ట్రారును సంప్రదించగా రిజిస్టర్ చేసే ముందు స్థలానికి సంబంధించిన సర్వేనెంబర్లు గతంలో రిజిస్టర్ అయిందా లేదా అని రికార్డులు పరిశీలించకుండానే గతంలో రిజిస్టర్ అయినా స్థలాన్ని బద్వేల్ ప్రస్తుత సబ్ రిజిస్టర్ ఆయన ఆదేశాల మేరకు కార్యాలయం సిబ్బంది బద్వేల్ సబ్ రిజిస్టర్‌ని కార్యాలయంలో డాక్యుమెంట్ నెం. 1767/2018ని (ఇంటి స్థలాన్ని)–తేదీ 04.03.2026వ తేదీన డాక్యుమెంట్ నెం.951/2026 మురారి శెట్టి వెంకటేశ్వర్లు తన కోడలికి అక్రమ రిజిస్ట్రేషన్ చేయించిన విషయం తెలుసుకున్న బాధితుడు సముద్రాల వెంకట సుబ్బారావు ఆవేద వ్యక్తం చేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే అక్రమ రిజిస్టర్ వ్యవహారంపై కడప జాయింట్ కలెక్టర్‌ను సంప్రదించి అక్రమ రిజిస్టర్‌పై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాధితుడు వారిని కోరారు.

## భవిష్యత్తు కోసం టెక్నాలజీని సద్వినియోగం చేసుకోండి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రాంగణంలో సోమవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ ఎన్. జయప్రకాష్ నారాయణ్ హాజరై మాట్లాడుతూ,, భవిష్యత్తులో మీరు చేయబోయే ఉద్యోగాలలో నూటికి 70 ఉద్యోగాలు ఇంకా సృష్టించడం జర గలేదన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ చాలా వేగంగా మారుతోందనే విషయం గుర్తించి అందుకు అనుగుణంగా సంసిద్ధులు కావాలన్నారు. మనకు తెలియని కొత్త కొత్త వృత్తులు మన ముందుకు రాబోతున్నాయని అది రోబోటిక్సా, ఆర్టిఫిషియల్ ఇంటెలి జెన్స్ అనేదేకాకుండా మరేదైనా ఉండవచ్చన్నారు నేటి యువత ఒక అద్భుత యుగంలో ఉన్నారు. గతంలో ఎప్పుడూ ఇలాంటి అవకాశాల్లేవు. సోషల్ మీడియాకు ఎడిక్ట్ అయ్యి జీవితాలను నాశనం చేసుకోవద్దు. మీ బతుకుల కోసం టెక్నాలజిని సద్వినియోగం చేసుకోండి. జిజ్ఞాస ఉండాలేకానీ హార్వర్డ్ విశ్వవిద్యాలయం కోర్సులు ఇక్కడ పొందవచ్చు. ఎంఐటి కోర్సులు పైసా ఖర్చులేకుండా పొందవచ్చు. యువతను కోరేది ఒక్కటే మనమంతా పేదరికం నుంచే వచ్చాం. కళాశాల విద్య అంటే సినిమాల్లో చూసినట్లు ఆటపాటకాదనేది గుర్తుంచుకోండి. ప్రపంచంలో అన్ని దేశాలు కళాశాల విద్య అంటే ప్రత్యేకశ్రద్ధ చూపుతారు. ఆ నమయం వృథా అయితే నష్టం ఎక్కువ. నిపుణులైన వీసీ ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ఉన్నారు వారి నుంచి మార్గదర్శకం పొందాలని సూచించారు. గ్రూప్పు, సివిల్స్ అనేది ఉన్మాదం లాంటిదని, నూటికి 80 శాతం మంది దీనిలో పడిపోయి కాలాన్ని లక్షలాది రూపాయలను, జీవితాన్ని వృధా చేసుకుంటున్నారని స్పష్టం చేశారు. నిజంగా ప్రజలకు ఉమ్మడి సేవలు అందించాలనే తపన, అసక్తి ఉంటేనే గట్టిగా ప్రయత్నించాలన్నారు. వెయ్యి మంది పోటీ పడితే ఒకరికే జాబు వస్తుందనే విషయాన్ని గుర్తించాలన్నారు. గౌరవ అతిథి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ డా. జయప్రకాష్ నారాయణ్ నడుస్తున్న గ్రంథాలయమని, ఎంతోమందికి ఆయన స్ఫూర్తిప్రదాత అన్నారు. ఇరవై సంవత్సరాల ప్రయాణాన్ని విజయవతం గా పూర్తి చేసిన మీరంతా మరో ఇర వై ఏళ్లలో ఎంతో ఉన్నత స్థితికి తీసుకువెళ్లాలి. పాత విశ్వవిద్యాలయాలతో పోటీ పడుతూ అకడ మీక్ గా పరిశోధన పరంగా పోటీ పడుతూ వైవియు సమిష్టి కృషితో ముందుకు వెళుతోందన్నారు. విశ్వవిద్యాలయ క్యాంపస్ కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి.శ్రీనివాన్ కళాశాల ప్రగతి నినివేదించారు. ప్రొద్దుటూరు వైవీయూ వైఎస్సార్ ఇంజినీరింగు కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ జి.జయచంద్రారెడద్ది కళాశాల ప్రగతిని వివరించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ పద్మ విశ్వవిద్యాలయం పోటీపడి ముందుకు వెళుతోందని ఆ ఫలితాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, ఆచార్య చంద్రమతి శంకర్ పాల్గొనగా ఆచార్య ఎన్. ఈశ్వరరెడ్డి సభా సమన్వయం చేశారు. డా.సునీత ముఖ్య అతిథిని సభకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, స్కాలర్లు పాల్గొన్నారు. ఫౌండేషన్ డే కళాశాల ఉత్సవం సందర్భంగా బోధన బోధ నేతల సిబ్బందికి నిర్వహించిన పోటీల్లో విజేతలకు అతిథులు బహుమతి ప్రధానం చేశారు.




## వంద పడకల ఆసుపత్రిలో పదివేల జీతం అధికారి దర్బార్

**(మొదటి పేజీ తరువాయి)**ఉండదు... ఆయన చేయాల్సిన పని ఎక్కడో ఆస్థానంలో లేకుండా మిగిలిన అన్ని పనులు ఆయన భుజాలపై మోస్తూ అందరిపై దర్బార్ చూపిస్తూ ఆయన పనిని మాత్రం వదిలేస్తుంటారు. హాస్పిటల్ మేనేజ్మెంట్ అధికారైనా సరే ఒక డ్రెస్సింగ్ కోడ్ తో ఒక పద్ధతిగా విధులకు హాజరవుతుంటారు. అలాంటిది సార్ మాత్రం ఏదో పెళ్లికి వచ్చినట్లు మెడలో ఒక తులం చైన్, తులం సరిపడా రింగు, బ్రాస్లెట్, కడియం వేసుకొని తెల్లగా కద్దర్ చొక్కాలు, కధర్ ప్యాంట్లతో కనీస యూనిఫామ్ లేకుండా హాస్పిటల్ కి వస్తూ అందరిపై పెత్తనం చెలాయిస్తుంటారు. ఇటీవల జరిగిన ఒక సంఘటన ఇందుకు ఉదాహరణ.. అదేమిటంటే.... రెండు రోజులు కిందట రాత్రి 11:00 సమయంలో ఓ ప్రాంతంలో ప్రమాదం జరిగితే ఆ వ్యక్తిని హుటాహుటిన రాజంపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు, విలేకరులు పోలీసులు అక్కడికి చేరుకోవడం సర్వసాధారణం. ప్రమాదం జరిగిన వ్యక్తికి ఎలా ఉంది, అతని పేరేంటి, ఊరేంటి, ఎలా జరిగింది ఇలాంటి పూర్తి వివరాలు ఒక విలేఖరి సేకరిస్తున్న సమయంలో ఆ విలేకరి దగ్గరకు వచ్చి ఉన్నట్టుండి ఆ విలేకరి ఫోన్ లాగేసుకున్నాడు. ఎందుకయ్యా.. నా ఫోన్ లాక్కున్నావ్ అని ఆ విలేకరి ప్రశ్నించగా.. ఇక్కడ ఎలాంటి వీడియో కవరేజ్ లు ఉండకూడదు.. అసలు నువ్వు ఎందుకు తీస్తున్నావ్ ఇక్కడ అని ఆ విలేకరిపై దాబాయించాడు... అయ్యా నేను పలానా సంస్థకు సంబంధించిన విలేకరులను వార్తకు సంబంధించి ఇక్కడికి వచ్చాను. ఇక్కడేమీ చికిత్స జరగడం లేదు కదా... ప్రమాదం జరిగిన వ్యక్తి వివరాలు చెబుతుంటే వీడియో కవరేజ్ చేసుకుంటున్నాను అని తెలిపినా నువ్వు ఎవరైతే నాకేంటి ముందు నువ్వు బయటికి వెళ్ళు.. లేదా నీ ఐడి కార్డ్ చూపించు అని ఆయనపై దురుసుగా ప్రవర్తించాడు. రాత్రి 11:00 సమయంలో ఆకస్మాత్తుగా ప్రమాదం జరిగితే ఏ అధికారైన ఏ విలేకరైన ఆ ప్రమాదం కోసం ఆలోచిస్తాడు తప్ప.. తన దగ్గర ఐడి కార్డు ఉందా.. ఏ డ్రెస్ లో ఉన్నాడు ఇవన్నీ ఆలోచించడు.. ఇదే విధంగా అవిలేఖరు కూడా ఐడి కార్డు తీసుకురాలేదు. అయ్యా నేను ఐడి కార్డు తీసుకొని రాలేదు ఇప్పుడు ఎలా... అని అడగగా ముందు నువ్వు బయటికి వెళ్ళు నీ ఐడి కార్డు తీసుకొని వచ్చి లోపలికి రా.. నీ ఫోన్ ఇస్తాను అని ఆ సార్ తెలుపగా విలేకరి ఏమి చేయలేని పరిస్థితిలో బయటకు వచ్చేస్తూ. మీ సూపరిండెంట్ కూడా నేను తెలుసు ఆయనతో చెబుతాను అని ఆ సెక్యూరిటీ స్థాయి అధికారికి విలేఖరి చెప్పిన.. చెబితే చెప్పుకో .. పో .. నాకేంటి నాకు పైనుంచి ఆర్డర్లు వచ్చాయి అంతే.. నేనింతే ఏమైనా చేసుకోపో.. అని ఆ విలేకరిపై దురుసుగా ప్రవర్తించాడు... ఆ సార్ వారు అలా దబాయించక ముందే అక్కడ డ్యూటీలో ఉన్న డాక్టర్కు విలేకరి అని చెబితే ఆ డాక్టరే లోపలికి అనుమతించాడు.. అలాంటిది ఒక సెక్యూరిటీ స్థాయి అధికారి డాక్టర్ ముందే ఆ విలేకరిని దబాయించడం, విలేకరి ఫోన్ లాగేసుకోవడం ఏమిటో ఆయన ఏ స్థాయిలో.. ఏ మైండ్ సెట్ తో ఉన్నాడో అర్థం కావడం లేదు. ఇలా ఓ విలేఖరి పరిస్థితి ఇలా ఉంటే.. నిత్యం వందలాదిమంది ప్రభుత్వ ఆసుపత్రికి నిరుపేదలు, ముసలివారు వస్తూ ఉంటారు మరి వారిపై ఈయన ఏ విధంగా చలామణి అవుతున్నాడో... వారిని ఏ పరిస్థితిలో ఇతను చూసుకుంటున్నాడు, వారిపై ఎలాంటి చిన్న చూపు ఇతను చూపిస్తుంటాడో అర్థం చేసుకోవచ్చు. ఇతను రాజంపేట ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ అయ్యే దాదాపు నాలుగు సంవత్సర కాలం అవుతుంది. ఆయన ఏ స్థాయి అధికారులని ఎవరికీ తెలియదు. ఆయన ఒక డాక్టర్ అయితే వైట్ కోర్టు మెడలో స్టెతస్కోప్ ఉండాలి. లేదా.. ఒక వార్డు బాయ్ అయితే వైట్ డ్రెస్ లో హాస్పిటల్ యూనిఫాంలో ఉండాలి. లేదా సెక్యూరిటీ గార్డ్ అయితే సెక్యూరిటీ డ్రెస్ లో ఉండాలి. ఈ నాలుగు సంవత్సరాల కాలంలో ఆయన ఏ రోజు ఒక యూనిఫామ్ కోడ్ డ్రస్సు ధరించింది లేదు.. ఎప్పుడు ఓ రాజకీయ నాయకుడిలా తెల్లతో వస్తూ ఉంటాడు. ఆయన ఏ పార్టీ స్థాయి అధికారులని చాలామందికి తెలియదు కనీసం అధికారికైనా తెలుసో లేదో చూడాలి మరి ఆయన ఏ అధికారి ఎంతటి స్థాయి అధికారులు చూసుకొని ఇలా వ్యవహరిస్తున్నాడో ఆయనకే తెలియాలి. నెలకు 30000 సంపాదించే వారు కూడా ఇలా దర్బారు చూపించరు.. ఒంటిపై అంత బంగారు వేసుకొని తిరగరు. అలాంటిది నెలకు పదివేలు సంపాదించే ఒక సెక్యూరిటీ స్థాయి అధికారికి మాత్రం ఆయన మెడలో ఒక బంగారు చైన్, చేతికి కడియం, మరో చేతికి బ్రాస్లెట్, వేలుకు ఉంగరాలు ఇవన్నీ చూస్తుంటే ఆయన ఎవరితో కుమ్మక్కై ఇంత నగదు సంపాదిస్తున్నాడు.. ఏ విధంగా ఇవన్నీ సంపాదించాడో... ఆ సంపాదనలో ఎవరి హస్తాలు ఉన్నాయి అని సందేహాలు అందరిలో మెదులుతున్నాయి. ఈయన ఇప్పుడే కాదు.. ఎప్పటినుండో ఇలాగే అందరిపై దురుసుగా ప్రవర్తించే వ్యక్తి అని, అతనికి ఎన్నిసార్లు చెప్పినా ఇలాగే ప్రవర్తిస్తున్నాడని ఆసుపత్రి సిబ్బంది తెలియజేస్తున్నారు. దీనిపై ఆసుపత్రి సూపర్డెంట్ ను వివరణ కోరగా... ఇలా జరగడం చాలా బాధాకరమని, ఆ సెక్యూరిటీ స్థాయి అధికారికి ఎన్నిసార్లు మేము హెచ్చరించిన అతను ఇలాగే ప్రవర్తిస్తున్నాడని, ఈ సంఘటనపై మేము అతనికి మెమో జారీ చేసి అతనిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు... ఇదెలా ఉండగా దీనిబట్టి చూస్తుంటే అతనికి ఎన్నోసార్లు చాలామంది హెచ్చరికలు జారీ చేసినా అతనిదే విధంగా ప్రవర్తిస్తున్నాడంటే అతను ఎవరిని చూసుకొని విర్రవీగుతున్నాడు.. ఏ అధికారి అండదండలు ఉన్నాయో తెలియాల్సి ఉంది.




## హెచ్.పి.వి వ్యాక్సిన్‌తో గర్భాశయ క్యాన్సర్‌కు అడ్డుకట్ట

**(మొదటి పేజీ తరువాయి)**బాలికలకు ఈ హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయించుటకు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాని పట్టణ కేంద్రంలో గాని వారంలో రెండు రోజులు అనగా మంగళ, గురు వారాలు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో హెచ్.పి.వి వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించుటకు జాయింట్ కలెక్టర్ నిధి మీనా గోడపత్రాలను ఆవిష్కరించి ఈ కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, జడ్పీ సీ.ఈ.ఓ. ఓబులమ్మ, ఇన్చార్జి డి.ఐ.ఓ. డాక్టర్ ప్రవీణ్ కుమార్,డి.ఎ.ఎల్.టి.ఓ డాక్టర్ రవి బాబు, ఆర్.బి.ఎస్.కే ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆరిఫ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ బాల ఆంజనేయులు, డాక్టర్ హిరేంద్ర,వివిధ

## గంగాపురంలో అంతుచిక్కని భూ ఆక్రమణలు

**(మొదటి పేజీ తరువాయి)**నమోదు ఉందంటూ పట్టాదారు పాసుబుక్కులు 1వన్ బీ లు పొంది బ్యాంకుల నుండి రుణాలు పొందినట్లు ఆరోపణలు సర్వే నెంబరు విస్తరణం ఒకే రకంగా ఉన్న కేవలం తెలుగు ఇంగ్లీష్ పదాలు మార్చి మరికొందరికి ఆన్లైన్ చేయడం వాటితో రుణాలు పొందడం పక్కన ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించడం, మార్గంగా ముందుకు సాగడంపై అనేక ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూమి చెరువుల ఆక్రమణపై ఫిర్యాదులు గంగాపురం పంచాయతీలో చెరువులు, భూములు, దారులు ఆక్రమణ పై అన్నమయ్య జిల్లా కలెక్టర్ కి కలకడ మండల తాహసిల్దార్ వారికి సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం తీసుకుని అందులోని ఆక్రమణలు దౌర్జన్యాలు జాబితాను పొంది ఆక్రమణలపై ఫిర్యాదులు చేశారు.

### ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటాం

ప్రభుత్వ భూములు, దారుల ఆక్రమణ పై ఫిర్యాదులు అందాయి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించి ఆక్రమణలపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుంది. ఆక్రమ దారుల ఆక్రమణ పై ఫిర్యాదు అందింది వెంటనే సర్వేయర్ విఆర్వోలను ఆదేశించడం జరిగింది. వారి నివేదిక ఆధారంగా రికార్డులు పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తాం చెరువుల రక్షణకు సర్వే చేయడానికి సిబ్బందిని ఆదేశించడం జరుగుతుందని తాహసిల్దార్ మహేశ్వర్ బాయ్ తెలిపారు.



# జాతీయ సమైక్యత శిబిరానికి కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు ఎంపిక

### -ధార్వాడ్‌లో జరిగే సమైక్యత శిబిరానికి లక్ష్మీ సునీత, స్పందన హాజరు..




**కడప మేజర్ న్యూస్:** కర్ణాటక రాష్ట్రంలోని ధార్వాడ్‌లో మార్చి 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ సమైక్యత శిబిరానికి కడపలోని కోటిరెడ్డి మహిళా కళాశాల విద్యార్థినులు బి.లక్ష్మీ సునీత, డి.స్పందనలు హాజరుకానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాష తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్వాడ్‌లోని కర్ణాటక యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఎన్ఎస్ఎస్ భవన్‌లో దక్షిణాది రాష్ట్రాల సమైక్యతా శిబిరం వారం రోజులపాటు నిర్వహించనున్నట్లు చెప్పారు, ఈ కార్యక్రమాన్ని కర్ణాటక రాష్ట్ర యువత సాధికారత మరియు క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు, దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ శిబిరంలో పాల్గొననున్నారు, భిన్న ప్రాంతాలు, భిన్న సాంస్కృతిక నేపథ్యాలు కలిగిన యువత మధ్య సమైక్యత భావాన్ని పెంపొందించడమే ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. శిబిరంలో పాల్గొనే వాలంటీర్లకు ఉచిత రవాణా, వసతి సదుపాయాలు కల్పించడమే కాకుండా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు, ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఏకత్వం, సమైక్యత భావాలు పెంపొందడంతో పాటు వ్యక్తిత్వ వికాసం, మానసిక పరిపక్వత సాధించేందుకు దోహదపడుతుందని ఆయన అన్నారు, ఈ అవకాశాన్ని పొందిన విద్యార్థినులు లక్ష్మీ సునీత, స్పందనలను ప్రిన్సిపాల్ డాక్టర్ వి. సలీం భాషతో పాటు ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ పి.శచీ దేవి, డాక్టర్ జి.విజయలక్ష్మి దేవిలు అభినందించారు..

# వైకోటలో వరి పొలాలపై అడవి పందుల దాడి



**రైల్వేకోడూరు రూరల్ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వైకోట గ్రామ పరిసర ప్రాంతాలలో వరి పొలాలపై అడవి పందులు దాడులు అధికమయ్యాయి. పంట చేతికి వచ్చే సమయానికి వరి పంటలు పైన అరటి తోటల పైన అడవి పందులు దాడులు చేసి రైతులను నిండా ఉంచుతున్నాయని వారు తెలియజేశారు. ఫారెస్ట్ అధికారులకు తెలియపరిచిన వాళ్ళు నుంచి స్పందన కరువు వైందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఘటనను దృష్టిలో ఉంచుకొని సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అడవి పందుల నుంచి రైతులను కాపాడాలని స్థానిక వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి ఎం జయ రామయ్య కోరారు.

# సిఆర్ పిఎఫ్ జవాన్ సురేష్ మృతి..

**పెద్ద తిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** పెద్దతిప్ప సముద్రం మండలం రాపూరి వారి పల్లి కు చెందిన సిఆర్‌పిఎఫ్ జవాన్ బత్తల సురేష్ (40) మృతిచెందాడు. మృతి చెందిన సురేష్ ఇతను సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్‌గా వైజాగ్‌లో పని చేస్తున్నాడు. ఇతను గత వారం రోజుల క్రితం తమ గ్రామానికి విచ్చేశాడు ఆదివారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గమనించారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు స్థానికులు పిటియం పోలీసులకు సమాచారం అందించడంతో సీఐ వెంకటేశ్వర్లు. ఎస్ఐ పరమేశే సంఘటనా స్థలాన్ని చేరుకొని పరిసర ప్రాంతాలను పరిశీలించి కేసు దరాప్తు చేపట్టారు. మృతుడు సురేష్ కు భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఇది ఇలా ఉండగా ఆదివారం రాత్రి గ్రామ సమీపంలో వ్యవసాయ పొలం వద్ద సిఆర్‌పిఎఫ్ జవాన్ సురేష్ మృతి చెందింది. అయితే శనివారం రాత్రి 10 గంటల సమయంలో తమ ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు భార్య రెడ్డమ్మ పిల్లలతో కలిసి కంటి తడి పెట్టుకుంటూ చెప్పింది. తమ కుటుంబ సభ్యులు ఆదివారం చుట్టుపక్కల ప్రాంతమంతా వెతికామని ఆదివారం రాత్రి పొలం వద్ద మృతి చెందినట్లు తెలిసిందని ఆమె పేర్కొంది. జవాన్ సురేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.


మృతుడు సురేష్


రోధిస్తున్న భార్య రెడ్డమ్మ

# దేవర కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి





**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్:** కడప జిల్లా కమలాపురం నియోజకవర్గం చింతకొమ్మ దిన్నె మండలం పరిధిలోని నరసన్నపల్లె గ్రామంలో గ్రామ దేవర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వెంకట గోపాలకృష్ణారెడ్డి పిలుపు మేరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కమలాపురం శాసనసభ్యులు పుత్త చైతన్యరెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారెడ,కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. గ్రామ దేవర సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కడపలో విద్యార్థులకు మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం








**కడప రిమ్స్ మేజర్ న్యూస్:** కడప, జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ, సాధికారిత అధికారిణి పి. రమాదేవి ఆదేశాల మేరకు వై.యస్.ఆర్. కడప జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా సోమవారం కడపలోని ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, హ్యూమన్ చైన్ కార్యక్రమం, పీఓసీఎస్ఓ చట్టం, బాల్య వివాహాల నివారణ, మహిళల హెల్ప్‌లైన్, చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు వన్ స్టాప్ సెంటర్ అందించే సేవలపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వై.యస్.ఆర్. కడప జిల్లా వన్ స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సిలర్ శ్రీమతి ఉమాదేవి మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై స్పష్టమైన అవగాహన ఉండటం చాలా అవసరమని తెలిపారు. హ్యూమన్ చైన్ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని, అలాంటి సంఘటనలు గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు లేదా హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఎస్ఐ శ్రీమతి జ్యోతి మాట్లాడుతూ మహిళలు మరియు పిల్లలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు ఉమెన్ హెల్ప్‌లైన్ (181), చైల్డ్ హెల్ప్‌లైన్ (1098) సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. హింసకు గురైన మహిళలకు వన్ స్టాప్ సెంటర్ ద్వారా న్యాయ సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ మరియు తాత్కాలిక ఆశ్రయం వంటి సేవలు అందించబడుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మహిళల భద్రత, బాలికల హక్కులు మరియు చట్టపరమైన రక్షణలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మంజు మెశాక్ పాల్గొన్నారు.




# ఉత్తమ జూనియర్ లైన్‌మెన్‌గా ప్రశంసా పత్రం

**కలసపాడు మేజర్ న్యూస్:** కలసపాడు సెక్షన్ నందు ఎగువ రామాపురం మరియు చెన్ను పల్లె పంచాయితీ లోని జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తున్న ఎస్ గురు స్వామికి మైదుకూరు డివిజన్ నందు జాతీయ లైన్మెన్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభ సాధించేందుకు ఉత్తమ జూనియర్ లైన్మెన్ గా మైదుకూరు డివిజన్ అధికారి చేతుల మీదుగా ప్రశంసా పత్రం ఇవ్వడం జరిగింది ఇందుకుగాను పోరుమామిళ్ల సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిచంద్ర మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మహేష్ మరియు తోటి సహాయక సిబ్బంది కలసపాడు మండలప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

बैंक ऑफ़ बड़ौदा
Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
ప్రభుత్వ రంగ బ్యాంక్

సీటిఎం రోడ్డు శాఖ, మదనపల్లి, సెల్ : 9154285319

నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు మా బ్యాంకు నందు నగలు తాకట్టుపెట్టి తీసుకున్న రుణమును తిరిగి చెల్లించలేదు.సదరు వ్యక్తులకు అనేక పర్యాయములు నోటీసులు పంపియున్నాము. సదరు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయనందున/ నోటీసు వారికి చేరక వాపసు వచ్చినందున/నగలు విడిపించుకోలేక పోయినందున వారి బకాయిలను రాబట్టుకొనుటకు బ్యాంకు నిబంధనలను అనుసరించి తేదీ **20/3/2026** శుక్రవారం వేలం వేయబడును. ఇదివరలో పంపిన మొదటి నోటీసు **30-01-2026**, రెండవ నోటీసు **07-03-2026** పంపడమైనది.

| వ.నెం. | ఖాతా నెంబర్ | రుణగ్రహీత పేరు | రుణం తీసుకున్న మొత్తం రూ॥ |
|---|---|---|---|
| 1 | 75690600012882 | కె.నరసింహులు, తండ్రి కలికిరి చంద్రప్ప డి.నెం.8-25, యల్లారుబైలు,చంద్రమాకులపల్లి, పుంగనూరు(మం) చిత్తూరు జిల్లా. | 97,395 |
| 2 | 75690600012882 | మూలింటి భవిత, తండ్రి మూలింటి రమణారెడ్డి, డి.నెం.19-22, కనసానివారిపల్లి, కురుబలకోట (మం), అన్నమయ్య జిల్లా. | 1,41,631 |

తేది : 09-03-2026
సం॥ బ్రాంచ్ మేనేజర్, మదనపల్లి

సూర్య
www.suryaa.com
మంగళవారం
10 మార్చి 2026



## జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థులు ఎంపిక

**సంబేపల్లి మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జాతీయ ఉపకార వేతనాలకు సంబేపల్లి మోడల్ స్కూల్ విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ తెలిపారు. సోమవారం ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల పట్టుదలే ఇందుకు కారణం అన్నారు. భాను చంద్ర, షేక్ మెహ్విన్, షేక్ అఫ్షీన్ విష్ణు వర్ధన్ అనే విద్యార్థులు అర్హత సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుద లతో పాటు ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం వల్లే ఈ విజయాన్ని సాధించగలిగారు. ఎంపికైన విద్యా ర్థులకు ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్కాలర్‌షిప్ 12 వేల రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాల గాను 48 వేల రూపాయలు అందజేస్తుం దన్నారు. విద్యార్థులు నిరంతరం కష్టపడి చదువుకోవాలని, భవిష్యత్తులో ఇంకా ఇలాంటి ప్రతిభా పరీక్షల్లో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని తెలిపారు.పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంతో పాఠశాల ప్రతిష్ఠ మరింత పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

## కలిసి కట్టుగా వైసిపి పార్టీ బలోపేతానికి కృషి

– పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల




**నందలూరు మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీరాష్ట్ర బూత్ కమిటీల విస్తృత స్థాయి సమావేశం రాష్ట్ర అధ్యక్షులు కొండవలస సుధాకర్ రెడ్డి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లి లోని కేంద్ర కార్యాలయం లో నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పోలింగ్ బూత్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు పోవాలని ఆయన అన్నారు. రాష్ట్రస్థాయి లో ప్రతి పోలింగ్ స్టేషన్లకు నియామకం చేపట్టుట కొరకు నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మరియు జోనల్ అధ్యక్షులు రాష్ట్ర కార్యవర్గం సభ్యులతో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలోఏర్పాటుచేయడం జరిగింది అనితెలిపారు. రానున్నఎన్నికల్లోవైసిపి జెండాఎగర వేయాలి అని కోరారు. ఈకార్యక్రమం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నడివీధి సుధాకర్, రాయలసీమ జోన్ అధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి రాజంపేట నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు అమర్నాథ్ కోడూరు బూత్ కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు నాగభూషణం ,రాయచోటి బూత్ కమిటీ అధ్యక్షులు ఎస్పీ సుబ్బారెడ్డి ఈ యొక్క రాష్ట్రకార్యవర్గసమావేశంలో పాల్గొనడం జరిగినది.

## కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై అవగాహన సదస్సు



**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్** : స్థానిక కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఆహార భద్రత మరియు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఆహార భద్రత అధికారి డాక్టర్ ఎం. హరిత, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి. గీతావాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. హరిత మాట్లాడుతూ, మన ఆరోగ్యం మనం తీసుకునే ఆహారంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల సురక్షితమైన మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఆహారం తయారు చేసే సమయంలో మరియు తినే సమయంలో పరిశుభ్రత పాటించకపోతే అనేక రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆమె వివరించారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వినియోగించడం, వాటిని సురక్షితంగా నిల్వ చేయడం మరియు ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అలవర్చు కోవాలని సూచించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ శాఖ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బి. గీతావాణి మాట్లాడుతూ, ఆహార పదార్థాల్లో కల్తీని నివారించేందుకు ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఆహారం తయారు చేసే ముందు మరియు తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడగడం, వంటగది మరియు వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచడం, పచ్చి మరియు వండిన ఆహారాన్ని వేర్వేరుగా నిల్వ చేయడం, వంటకు శుద్ధమైన నీటిని మాత్రమే ఉపయోగించడం వంటి జాగ్రత్తలు పాటించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోకళాశాలప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టి.ఎన్. ప్రసాద్, కళాశాల హెల్త్ ,వెల్నెస్ క్లబ్ కన్వీనర్ కె. నివేదితతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## కడప నగరంలో నెహ్రూ పార్క్ పునరుద్ధరణకు శ్రీకారం

75 లక్షల రూపాయలతో పనులకు భూమి పూజ చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి



**కడప మేజర్ న్యూస్:** నగర ప్రజల ఆహ్లాదం కోసం, సుమారు 20 ఏళ్ల క్రితం నిర్మించిన నెహ్రూ పార్కును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు రూ. 75 లక్షల అంచనా వ్యయంతో పార్కు పునరుద్ధరణ పనులకు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారిమాధవి శాస్త్రోక్తంగా భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరవాసులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రాధాన్యతని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు ఎటువంటిఇబ్బందికలగకుండా వాకింగ్ ట్రాక్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. అలానే పార్కులో మరిన్ని మొక్కలు నాటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. సందర్శకులకు అవసరమైన అన్ని మౌలిక వసతులను నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు నగర ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## మై టిడిపి యాప్ ఫ్లెక్సీలు ఆవిష్కరణ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక నెహ్రూ రోడ్డు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా మై టిడిపి యాప్ ఫ్లెక్సీలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య, తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధులు ఘంటసాల వెంకటేశ్వర్లు, తలారి పుల్లయ్య , ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, శివాలయం మాజీ చైర్మన్ పల్లా శంకర్ నారాయణ, టిడిపి నాయకులు వద్ది బాలుడు, బొర్రా రామాంజనేయులు, చౌడం వెంకట కొండయ్య, కామిశెట్టిబాబు, మాడెంసుధాకర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## చిన్నక్రేట్ల విధానం టమోటో రైతులకు లాభదాయకం

■ అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం ■ ఎమ్మెల్యే షాజహాన్ బాషా,ఏఎంసీ చైర్మన్ జంగాల శివరాం వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : చిన్న క్రెట్ల విధానం టమోటా రైతులకు లాభదాయకమని,అన్నదాతల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే షాజహాన్ బాషా,మదనపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ పేర్కొన్నారు.సోమవారం మార్కెట్ యార్డులో 15 కేజీల చిన్నక్రేట్ల వేలం విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద టమోటా మార్కెట్ యార్డుగా ప్రసిద్ధిగాంచిన నీరుగట్టువారిపల్లెకి ప్రతి రోజు వందల టన్నుల్లో టమోటోలు వస్తుంటాయన్నారు.ముఖ్యంగా ఏప్రిల్ మాసం నుండి సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో అధిక మొత్తంలో టమోటాలను రైతులు తీసుకొస్తుంటారని,రైతుల సౌలభ్యం కొరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చిన్నక్రేట్ల విధానానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈ విధానం అటు వ్యాపారులు,ఇటు రైతులకు మేలు చేకూరుస్తుందని వారు వెల్లడించారు.త్వరలోనే మార్కెట్ యార్డ్ నందు రైతులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ రామిశెట్టి ఆంజనేయులు,చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం,టిడిపి సీనియర్ నాయకులు నవీన్ చౌదరి,ముసలికుంట నాగయ్య,డబ్బిగాళ్ల భాస్కర్,ఏఎంసీ డైరెక్టర్లు చల్లా నరసింహులు, ఇడగొట్టి రెడ్డిశేఖర్ మరియు మండీ యజమానులు, రైతులు,టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో ఘన సన్మానం

– సమాజానికి ఆదర్శం మహిళలే

**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక అవోపా ఆధ్వర్యంలో పలువురు మహిళలకు ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నందిపల్లి సర్పంచ్ మారం సులోచనమ్మ, అక్షర కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి, ఆర్యవైశ్య మహిళా విభాగం అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మలను శాలువకప్పిఘనంగా సత్కరించారు. అనంతరం అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ మాట్లాడుతూ సమాజానికిమహిళలేఆదర్శమన్నారు.మహిళా సాధికారత, సమానత్వంపై అవగాహన కల్పించారు. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, తమ శక్తిని, ప్రతిభను గుర్తించి మరింత చైతన్యవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం

ఈ వ్యాక్సిన్ వల్ల సర్వికల్ క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చు



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్ :** పోరుమామిళ్ల మండలం టేకురుపేట జెడ్పీ హై స్కూల్ లో సోమవారం 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేరీ ఎల్సా మరియు ప్రధానోపాధ్యాయులు బాల గంగిరెడ్డి ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులకు హెచ్‌పివి వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. బాలికలు చిన్న వయస్సులోనే ఈ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో వచ్చే సర్వికల్ క్యాన్సర్ అనే ప్రమాదకర వ్యాధి నుండి రక్షణ పొందవచ్చని తెలిపారు. ప్రతి బాలిక ఆరోగ్యంగా ఉండేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగకరమని వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన (గురువారం) టేకురుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాల మధ్య ఉన్న బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తప్పనిసరిగా వేయించుకోవాలనిఆయన సూచించారు. అలాగే తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా బాలికలకు ఈ వ్యాక్సిన్ వేయించేందుకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

# మిట్స్‌లో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సైబర్,ఏఐ సెక్యూరిటీ కార్యక్రమం

– హాజరైన ఆర్ఎంకే ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ డి.పాల్ రాజ్



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలో గల మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) విభాగం వారు ఇండస్ట్రీ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ (ఐఐఐసీ) మరియు మిట్స్ ఐఈఈఈ సహకారంతో రెండు రోజుల ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ సైబర్ అండ్ ఏఐ సెక్యూరిటీ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నైలోని ఆర్ఎంకే ఇంజనీరింగ్ అటానమస్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ డి.పాల్ రాజ్ పాల్గొన్నారు.ముందుగా ముఖ్య అతిథి డాక్టర్ డి.పాల్ రాజ్ మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ లు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ డి.పాల్ రాజ్ మాట్లాడుతూ నేటి ఆధునిక ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సైబర్ సెక్యూరిటీ రంగంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యొక్క ప్రాముఖ్యత ఎంతైనా ఉందన్నారు.కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత యంత్రాలు,అల్గోరిథములు,మెషిన్ లెర్నింగ్ మరియు డీప్ లెర్నింగ్ మోడళ్ళ ద్వారా సైబర్ దాడులను ముందుగానే గుర్తించి అడ్డుకునే రక్షణ కవచంగా పనిచేస్తాయన్నారు.నెట్‌వర్క్‌లలో అనుమానాస్పద మరియు అసాధారణ ప్రవర్తనను గుర్తించడం,డేటా భద్రతను మెరుగు పరచడం, మోసపూరిత లావాదేవీలను నిరోధించడం,మాల్వేర్ దాడులను అడ్డుకోవడంలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ముఖ్య పాత్ర పోషిస్తోందన్నారు.అయితే ఇదే సాంకేతికతను సైబర్ నేరగాళ్లు కూడా ఆధునిక దాడుల కోసం వినియోగిస్తున్నారని.ఏ.ఐ ఆధారిత ఫిషింగ్‌సందేశాలు,డీప్‌ఫేక్‌వీడియోలు, ఆటోమేటిక్‌గా మార్పులు చెందే మాల్వేర్,సైబర్ దాడులు భద్రతా వ్యవస్థలకు కొత్త సవాళ్లను సృష్టిస్తున్నాయన్నారు.అందువల్ల ఏఐ ఆధారిత రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం, పరిశోధనలు, శిక్షణా కార్యక్రమాలు మరియు సైబర్ చట్టాలను మరింత కఠినతరం చేయడం అత్యవసరమని సూచిం చారు.రాబోయే డిజిటల్ భవిష్యత్తులో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ బాధ్యతాయుత వినియోగం ప్రపంచ సైబర్ భద్రతను నిర్ణయించాల్సి ఉంటుందన్నారు. అలాగే ఈ కార్యక్రమం ద్వారా యువ పరిశోధకులకు నూతన ఆలోచనలు,పరిశోధన అవకాశాలు మరియు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ మాట్లాడుతూ ఈ సదస్సు ద్వారా పరిశోధకులు, అధ్యాపకులు, విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు ఒకే వేదికపై కలుసుకుని తమ తాజాపరిశోధనలనుపంచుకోవడం,సైబర్ ముప్పుల గురించి అవగాహన పెంచుకోవడం మరియు ఏ.ఐ ఆధారిత భద్రతా పరిష్కారాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు.దేశ విదేశాల నుంచి 170 మంది పరిశోధకులు మరియు విద్యార్థులు ఈ రెండు రోజుల సదస్సులో పాల్గొని తమ పరిశోధన పత్రాలను సమర్పించినట్లు తెలిపారు.ఈసదస్సులోభోపాల్ లోని (ఎన్ఐటిటిటిఆర్) విద్య సంస్థ,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గణపతి మరియు ఒమన్ దేశం,మస్కట్ లోని యూనివర్సిటీ అఫ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ సైన్సెస్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ గుణశేఖరన్ తంగవేల్ లు వర్చ్యువల్‌పద్ధతిలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డీన్–స్కూల్ అఫ్ కంప్యూటింగ్ డాక్టర్ చంద్ర ప్రకాష్ గుప్తా,విభాగాధిపతి డాక్టర్ బి.పెర్సిస్ అర్బన,కన్వీనర్ డాక్టర్ కే.పి మణికంధన్,కో–ఆర్డినేటర్స్ టి.నిరంజన్, ఎమ్.ముత్తురాసు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి

కడప జిల్లా ఎస్పీ నచికేత విశ్వనాథ్



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లా పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారం వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ నచికేతి విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారము జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం, సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

– ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** కుటుంబవ్యవస్థలో,సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమైనదని ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతో సమానంగా మహిళలుఅన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళ ఉపాధ్యాయురాలు అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు. విద్యార్థులకు మంచి విద్యా బోధన చేస్తూ వారి కుటుంబ అలనా పాలనా చూసుకుంటూ అన్ని బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. అనంతరం పాఠశాలలో పనిచేస్తున్న 16 మంది ఉపాధ్యాయురాలను, ఇద్దరూ ఉపాధ్యాయేతర సిబ్బందిని, వంట ఏజెన్సీ మహిళలను ముగ్గురు ఆయాలను శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చాంద్ భాష, తుపాకుల చంద్ర ఓబులరెడ్డి, గోవిందు, ప్రసాద్, రమణ, శ్రీనివాసులు, యోహన్ లతోపాటు ఇతరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇన్కమ్ టాక్స్ రిటర్న్ సకాలంలో సమర్పించాలి

– ఆదాయపు పన్నుశాఖ అధికారి మహమ్మద్ ఫారూఖ్




**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** ఆదాయపు పన్ను శాఖ అధికారి మహమ్మద్ ఫారూఖ్ ఆధ్వర్యములో సోమవారం బి.కొత్తకోట పట్టణంలోని చిన్న సత్రం నందు ఔట్రీచ్ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా మహమ్మద్ ఫారూఖ్ మాట్లాడుతూ నిర్ణిత సమయంలో అడ్వాన్స్ టాక్స్ చెల్లించడం వలన సెక్షన్ 234బి,234సి ప్రకారం వడ్డీ ఉండదని తెలిపారు.అలాగే ఏఐఎస్ పోర్టల్ వినియోగం గురించి తెలిపారు.ఆదాయము కలిగి ఉండి కూడా ఇన్కమ్ టాక్స్ రిటర్న్ దాఖలు చేయకపోవడం వల్ల కలిగే నష్టాల గురించి వివ రించారు.ఈ కార్యక్రమంలో బి.కొత్తకోట ఛాంబర్ అఫ్ కామర్స్ ప్రెసిడెంట్ జితేందర్,వైస్ – ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి,ట్రేడ్ అసోసియేషన్ సభ్యులు,ఇన్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సూర్య బాబు నాయక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# హెల్తీ టైల్స్ యానిమల్ క్లినిక్‌ను ప్రారంభించిన జిల్లా పశు వైద్యాధికారి ఎన్‌ఏ శ్రీనివాసులు



**కడప సిటీ మేజర్ న్యూస్ :** కడప నగరంలో హెల్తీ టైల్స్ యానిమల్ క్లినిక్ ను సోమవారం జిల్లా పశువైద్యాధికారి ఎన్‌ఏ శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జంతు ఆరోగ్య సంరక్షణ కోసం హెల్తీ టైల్స్ యానిమల్ క్లినిక్ ను కడప నగరంలో ఏర్పాటు చేయడం చాలా అభినందనీయమని ఆయన తెలిపారు జంతువులకు టీకాలు వేయడం చికిత్స సంరక్షణ రోగ నిర్ధారణ ఇంటి వద్దకే వచ్చి చికిత్స అందించడం హెల్తీ టైల్స్ యానిమల్ క్లినిక్ కేసాధ్యమని ఆయనకొనియాడారు. గ్రాండ్ ఓపెనింగ్ సందర్భంగా ఉచిత రాబిన్ టీకాలు నులి పురుగుల నివారణ మూడు రోజుల పాటు ఏర్పాటుచేయడం చాలాఅభినందనీయమనిఆయనతెలిపారు. కడప నగరంలో ఉన్న జంతు ప్రేమికులందరూ ఈ క్లినిక్ ను ఉపయోగించు కోవా లని ఆయన అన్నారు మోర్ సూపర్ మార్కెట్ ఎదురుగా ఎన్జీవో కాలనీలో ఈ క్లినిక్ అందుబాటులోఉన్నదని ఆయన తెలిపారు. రానున్న కాలంలో కడప నగర ప్రజలకు జిల్లా పశువైద్యశాల నుంచి సహాయ సహకారాలు కూడా అం దిస్తామని అన్నారుఈ ప్రారంభ కార్యక్రమంలో హెల్తీ టైల్స్ అనిమల్ క్లినిక్ అధినేత డాక్టర్‌బి వేదవ్యాస్‌రెడ్డి డాక్టర్ దర్శినితోపాటుఆఫీస్‌క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సత్కారం

**నందలూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,బాలికల జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకట రమణ ఇతర ఉపాధ్యాయులు సోమవారం ఘనంగా సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలకు చెందిన ఉపాధ్యాయినులు గ్లోరీ కిరణ్ ఉజాల, విజయ కుమారి, గౌరీ, జ్యోతి ప్రియ, గీత, గాయత్రీ దేవి, డా. శర్వాణి, సుమలత, అరుణ జ్యోతి, నాగలక్ష్మిలను ఆయన శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగిశెట్టి లక్ష్మీనారాయణ, బోగా వెంకటసుబ్బయ్య, మస్తాన్, రాజేంద్ర, గొంటుముక్కుల వెంకటరమణ, సంపత్ పవన్ కుమార్, షాకీర్ హుస్సేన్ లు పాల్గొన్నారు.



# వైవియూ సెమిష్టర్ పరిక్షల్లో ప్రతిభ

– ప్రిన్సిపాల్ నాగేంద్ర

**వేంపల్లె మేజర్‌న్యూస్:** యోగి వేమన యూనివర్సిటీ సెమిష్టర్ పరిక్షల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ సాధించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేంద్ర అన్నారు. సోమవారం ఆ కళాశాలలో విద్యార్థుల ప్రతిభ పట్లఅధ్యాపకులు హర్షంవ్యక్తంచేశారు.అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సతీష్ మాట్లాడుతూ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు లక్ష్మిదేవి, కుసుమ, చందన, ఆయేషా, శైలజ లతో పాటు సెకండ్ ఇయర్ విధ్యార్థులు భువనేశ్వరి,రేష్మా,చందన, జోష్న, బీబీ సహారా లు ఉన్నత శ్రేణిలో ప్రతిభకన బరిచారన్నారు.వీరికి హెచ్‌ఓడి విభాగం మూమెంట్స్‌ని బహుకరి ంచారు. అధ్యాపకులు డా.బాలకొండ గంగాధర్,సుధాకర్,శ్రీకాంత్ రెడ్డి, రామ కృష్ణ, ఓబుల్‌రెడ్డి, మల్లేశ్వరమ్మ,కిరణ్మయి,షఫివుద్దీన్,రాజారెడ్డి పాల్గొన్నారు.



# పేకాట రాయుళ్లు అరెస్ట్

26,000 వేలు నగదు స్వాధీనం

**గోపవరం మేజర్‌న్యూస్ :** కడప జిల్లా బద్వేల్ మండలం రూరల్ పరిధిలోని నంది పల్లె సమీపంలో జూదం ఆడుతున్నారని సమాచారం మేరకు తనిఖీలు చేపట్టగా పేకాట ఆడుతున్న ఆరు మంది వ్యక్తులు 26 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నాడు రూరల్ సీఐ కృష్ణయ్య తెలిపారు. జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ సూచనల మేరకు, మైదుకూరు ఎస్‌డీపీఓ రాజేంద్రప్రసాద్ రూరల్ సీఐ కిష్టయ్యఆదేశాల మేరకు జూదం రూరల్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు ఎవరైనా చేపట్టిన వారిని ఎటువంటి పరిస్థితులు ఉపేక్షించ రాదని ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో కొంతమంది వ్యక్తులుబద్వేల్ నుండి మైదుకూరు వెళ్లే రహదారి పక్కన నందిపల్లి గ్రామ పొలాలలో జూదం ఆడుతున్నారు అని సమాచారం మేరకు జూదం ఆడుతున్న 6 మంది వ్యక్తులను పట్టుకొని, వారి వద్ద నుండి రూ.26,000/- నగదును సీజ్ చేసి, వారిని అరెస్ట్ చేసి రాజశ్రీ బద్వేల్ కోర్టుకు పంపడమైనది రూరల్ ఎస్సై తెలిపారు.



సూర్య
www.suryaa.com

మంగళవారం
10 మార్చి 2026

## రక్త నమూనాల సేకరణ...చికిత్స...



**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్** : నంది మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని హరిజన వాడ లో జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి, రక్త నమూనాలు సేకరించి చికిత్స చేయడం జరిగింది అని , ప్రతి ఇల్లు సర్వే చేసి లార్వా ఉన్న డ్రమ్ములను తొలగించి దోమల ద్వారా వచ్చు మలేరియా, డెంగీ, చికున్‌గునియా,ఫైలేరియా మెదడువాపువ్యాధులపై అవగాహన కల్పించినట్లు, అలాగే వేపాకుతో పొగ వేయడం, గృహాలలో ఉన్న డ్రమ్ములు తొట్టెలు, బాణలు ప్రతి శుక్రవారం శుభ్రం చేసి రెండు గంటలు ఆరబెట్టిన తర్వాత వాడుకోవాలని తెలిపినట్లుప్రాథమిక ఆరోగ్యకేంద్రం సూపర్వైజర్ రవీంద్రనాథ్ సిహెచ్‌ఓ ఫరూక్ ఏ.ఎన్‌ఎం మేరీ, ఆశా వర్కర్లు భాగ్య, రాజమ్మ తెలిపారు..

## అఖండ హరినామసంకీర్తనలో గున్నికుంట్ల భజన బృందం



**సంబేపల్లి మేజర్‌న్యూస్** : తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆహ్వానం మేరకు తిరుమలలో జరిగిన అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్న సంబేపల్లి మండల గున్నికుంట గ్రామ భజన బృందం. టీటీడీ వారి ఆహ్వానం మేరకు గున్నికుంట్ల గ్రామం ఎగువ రాచపల్లి కు చెందిన కోదండ రామ భజన బృందం తిరుమల లో నిత్యం జరుగుతున్న అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొనిహరినామ సంకీర్తనలు వినిపించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా తిరుమలలో జరిగే హరినామ సంకీర్తనలలో కోదండ రామ భజన బృందం పాల్గొంటుందని భజన బృందం మండలి అధ్యక్షులు రెడ్డయ్య రాజు తెలిపారు. తిరుమలలో జరిగిన హరిసంకీర్తనకార్యక్రమంలోశంకర రాజు,రాజారెడ్డి,సావిత్రి, నిర్మల,లక్ష్మీదేవి, రమాదేవి,ఆదిలక్ష్మి, ప్రమీల, సుమిత్ర,రమణమ్మ,శంకరమ్మ పాల్గొన్నారు.

## సిఐ శ్రీ రామ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన హ్యూమన్ రైట్స్ సభ్యులు ముని యాదవ్, మునివర్ధన్



**పులివెందుల మేజర్‌న్యూస్:**
పులివెందులఅర్బన్ సీఐగాబాధ్యతలు చేపట్టిన శ్రీరామ్‌ని తన కార్యాలయంలో సోమవారం హ్యూ మన్ రైట్స్ ఫర్ జస్టిస్, కడప జిల్లా వైస్ ప్రెసిడెంట్ ముని యాదవ్, పులివెందుల టౌన్‌ప్రెసిడెంట్‌మునివర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాల్వాతోస్కత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

గూడు భాషకు ధైర్యాన్ని కల్పించిన దూదేకుల(నూర్‌బాషా) సంఘం



**మైదుకూరు మేజర్‌న్యూస్** : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో కడప రోడ్డు శ్రీరామ్ నగర్‌కు చెందిన గూడూరు గూడు భాషా ప్రమాదవశాత్తు గాయ పడ్డాడు. గూడు భాషా కుటుంబానికి దూదేకుల (నూర్‌బాషా) కుల సంఘం తరపున బియ్యం ప్యాకెట్, కుటుంబానికి నెలకు సరిపడా సరుకులు అందించారు. కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునెయ్య , భాష (తాళ్ల అంగడి), పి. పవన్, గిరి, పి. దస్తగిరి, దస్తగిరి (పెయింట్), రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి మా ఇంటి స్థలాన్ని కాపాడండి

కలెక్టర్, ఎస్పీలకు బాధితుల వినతి



**కడప టౌన్, మేజర్ న్యూస్** : కబ్జాదారుల నుండి మా ఇంటి స్థలాన్ని కాపాడాలని జిల్లాలోని ఖాజీపేట,బలిజ వీధికి చెందిన ఇసూమ్ బాయ్ గారికాసిం పీరా, సత్తార్ షావలి లు వేడుకున్నారు. సోమవారం వారి ఇంటి స్థలానికి సంబంధించి కడప జిల్లా ఎస్పీ, కలెక్టర్ కు గ్రీవెన్స్ లో అర్జి ద్వారాసోమవారం ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఖాజీపేట గ్రామంలోని సర్వేనెంబర్ 678/బి లో 11 సెంట్లు ఇంటి స్థలం మా తండ్రి దావు సాహెబ్ పేరిట రిజిస్టర్ కాబడిందని తెలిపారు.ఆ స్థలాన్ని అన్న దమ్ములమైన మేము ఇరువురము పంచుకున్నామన్నారు. అయితే మా స్థలానికి ఉత్తరభాగాన మాలే సుబ్బయ్య 12 సెంట్లు, దక్షిణ భాగాన 30 సెంట్లు కలదన్నారు.మాలే సుబ్బయ్య మరణించిన అనంతరం అతని భార్య వారి కుమారుడు ఎం.సుబ్బయ్య కలిసి 30 సెంట్లు స్థలాన్ని 35 సెంట్లుగా అక్రమంగా వేరే వారికి విక్రయించడం జరిగిందన్నారు.వారికి అక్కడ స.నెం.678/బి లో ఎలాంటి స్థలము లేదని తెలిపారు. వారికి కల స్థలాన్ని పూర్తిగా అమ్ముకున్నారని చెప్పారు. 3/23 లో ఇల్లు పైన తెలిపిన స్థలాన్ని 2005 లో 3 సెంట్ల స్థలాన్ని గీతా వాణి అనే మహిళకు అమ్ముకోవడం జరిగింది అన్నారు 2011లో మా స్థలాన్ని ఫోర్జరీ చేసి దొంగ రిజిస్టర్ ద్వారా 45 సెంట్లుగా. రిజిస్టర్ చేపించుకున్నారని తెలిపారు. ఈ విషయంపై స్థానిక రెవిన్యూ,పోలీస్ అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మైదుకూరు సివిల్ జడ్జి కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నామని తెలిపారు.కోర్టు వారు ఓఎస్ నెంబర్ 160/2025గా కేసు నమోదు చేశారన్నారు.అదేవిధంగా సర్వేనెంబర్ 621 లో.8 సెంట్ల ఇంటి స్థలం గత 70 సంవత్సరాలుగా మా తండ్రి హయం నుండి ఇప్పటివరకు మా స్వాధీన అనుభవంలో కలదని అందులో వామిదొడ్డి, ఎరువుల దిబ్బలు వేసుకుంటూ ఉండినామని తెలిపారు.అలాంటిది ఇప్పుడు అధికార పార్టీకి చెందిన కాజీపేట గ్రామంలో ఉండే గంగవరం సూర్య సుమన్‌రెడ్డి,ఆదినారాయణరెడ్డి,శివారెడ్డి, మునిరెడ్డి, బాల ఓబుల్ రెడ్డి, గిరి అను వారు దౌర్జన్యంగా మా ఇంటి పైకి వచ్చి దాడికి దిగుతూ మా స్థలం ఆక్రమించుటకు ప్రయత్నిస్తూ మా మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడుతూ దురుసుగా ప్రవర్తిస్తూ చంపుతామని బెదిరిస్తూ ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు కోరారు

## గంగమ్మ తల్లి దేవస్థానంలో హలాల్ నిషేధం అమలు చేయాలి

బజరంగ్ దళ్ నాయకులు



**చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్ :**
చింతకొమ్మదిన్నె మండలంలోని గంగమ్మ తల్లి దేవస్థానం సముదాయంలో సోమవారం బజరంగ్ దళ్ చింతకొమ్మదిన్నె ప్రకండ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ప్రకండ కార్యదర్శి ఉప్పురమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బజరంగ్ దళ్ చింతకొమ్మదిన్నె ప్రకండ అధ్యక్షులు సాయిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి దేవాలయ ప్రాంగణంలో హిందువుల మనోభావాలకు అనుగుణంగా హలాల్ నిషేధం అమలు జరుగుతోందని, భక్తులు దీనికి సహకరించాలని కోరారు. కొంతమంది దేవాలయ ప్రాంగణంలో హలాల్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అలాంటి వారిపై దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఏడాది గంగమ్మ తిరునాళ్ల సందర్భంగా భక్తుల సంఖ్య తగ్గడానికి పలు కారణాలు ఉన్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా వినోద వస్తువులు, లంకలాటాలు, జట్కా బండ్లు, వీల్ చైర్స్ స్వారీ వాహనాలు లేకపోవడం మరియు ప్రైవేట్ భూమి యజమానులు ఎక్కువ బాడుగలు అడగడం వంటి అంశాలు ఇందుకు కారణమని చెప్పారు. గంగమ్మ తల్లి దేవస్థానం ప్రాంగణంలో భక్తులకు తక్షణమే కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా దేవస్థానం ఎదురుగా ఉన్న రచ్చకట్టకు విముక్తి కల్పించి అక్కడ ఉన్న మిఠాయి దుకాణాలను తొలగించాలని కోరారు. వారికి ప్రత్యామ్నాయ వసతులు చూపించాలని సూచించారు. రెండు వారాలుగా కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అన్నారు.నాలుగవ ఆదివారం నాటికి కనీస వసతులు కల్పించకపోతే బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె ప్రకండ ఉపాధ్యక్షులు విజయ ప్రశాంత్ రెడ్డి, సహాయ కార్యదర్శులు హరి, హర్ష, బజరంగ్ దళ్ సంయోజక్ శివకుమార్, కార్యదర్శి శివశంకర్, గో సంరక్షణ అధ్యక్షులు అమర్నాథ్ రెడ్డి, ధర్మసంపర్క ప్రముఖ లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైవియూ స్నాతకోత్సవం ఫంక్షన్ హాల్లోనా.?

అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డా.తవ్వా వెంకటయ్య



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** "విశ్వవిద్యాలయ చదువులు ముగించుకొని విశ్వవిద్యాలయంలోనే పట్టా పుచ్చుకోవడం విద్యార్థుల కల" దాన్ని ఫంక్షన్ హాల్లో నిర్వహించటం దురదృష్టకరమని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.తవ్వా వెంకటయ్య పేర్కొన్నారు.కడపలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 13 వతేదీ అలంఖాన్ పల్లె బైపాస్ రోడ్డులో ఉన్న డి.ఎస్ .ఆర్ ఫంక్షన్ హాల్‌లో వైవియు స్నాతకోత్సవం జరగబోతున్నట్లు అధికారులు ప్రకటించారని, ఒక విశ్వ విద్యాలయం స్నాతకోత్సవం విశ్వవిద్యా లయంలో కాకుండా ఫంక్షన్ హాల్లో జరపడ మేమిటని ప్రశ్నించారు.శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న పీజీ సెంటర్ 2006 మార్చి 9న యోగి వేమన విశ్వవిద్యాలయంగా రూపొందిందని, కానీ ఇప్పటివరకు విశ్వవిద్యాల యానికి ఆడిటోరియం కూడా లేకపోవడం శోచనీ యమన్నారు.విశ్వవిద్యాలయంలో తరగతి గది లాంటి రెండు చిన్న ఆడిటోరియం ఉన్నాయని అవి కేవలం చిన్న సదస్సులు జరుపుకోవడానికి మాత్రమే వీలవుతుందని ఇంతవరకు ఒక పెద్ద ఆడిటోరియంలేకపోవడం విచారించదగ్గ విషయ మన్నారు. ఆడిటోరియంఅందుబాటులో లేకపోవ డం వల్ల సెంట్రల్ లైబ్రరీ కింద ఇంత వరకు స్నాతకోత్సవాలు జరుపుకోవాల్సిన దుస్థితి ఏర్ప డిందన్నారు. విశ్వవిద్యాలయంలో పూర్తి చేసుకున్న విద్యార్థులు విశ్వవిద్యాలయంలో పట్టాను అందు కోవడం గొప్ప అనుభూతని దానిని విద్యార్థులకు దూరం చేసి కేవలం పట్టాల పంపిణీకి చేసుకోవడం వల్ల విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం ప్రాముఖ్యత కోల్పోతున్నారు.పీజీ సెంట్రల్ విశ్వవిద్యాలయంగా రూపొంది నేటికీ రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్నదని,రెండుదశాబ్దాలలో ఈ విశ్వవిద్యాలయానికి స్నాతకోత్సవం జరుపుకోవడానికి వీలైన ఆడిటోరియం లేకపోవడం అన్యాయమన్నారు.

## "ఆపస్(ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం)ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు"

**పీలేరు మేజర్‌న్యూస్:** పీలేరు ఆపస్ కార్యాలయం నందు ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జిల్లా సహాధ్యక్షులు పచ్చార్ల సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి డిప్యూటీ డిఈఓ లోకేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉంటేనే దేశ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. వారికి అన్ని రకాలుగా ప్రభుత్వం సదుపాయాలను కల్పిస్తున్నది అన్నారు.




ఉపాధ్యాయ వృత్తిలో మహిళా ఉపాధ్యాయులు చాలాఅంకితభావంతో పనిచేస్తున్నారని కొనియాడారు. అదేవిధంగా రొంపిచర్ల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ సమాజంలో మహిళల పట్ల చిన్నచూపు తగదని మహిళలు అభివృద్ధి చెందితేనే కుటుంబ సభ్యులు ఆంధ్ర రాష్ట్రం కూడాబాగుంటుందనితెలిపారు. ఈ కార్యక్రమంలో ఆపస్ నాయకులు ఓబుల్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సుబ్రహ్మణ్యం, వేణుగోపాల్, సులోచన, వేగన, జయమ్మ,కవిత,నరేష్‌తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నాయకత్వాన్ని అవమానించేలా సోషల్ మీడియాలో ప్రచారం

■ సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి వినతి ■ బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్** : సమాజంలో అశాంతి, జాతీయ నాయకత్వాన్ని అవమానించేలా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన ప్రచారం చేసిన అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన సరస్వతి నగర్ నివాసి ఎస్.రిహాన్ పై సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసిన వీడియోపైన తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ ధీరజ్ కునుబిల్లికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సాయి లోకేష్ మట్లాడుతూ ఆ పోస్టులో అంతర్జాతీ య పరిణామాలను ప్రస్తావిస్తూ భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర అవమాన కరమైన,దురుద్దేశపూరితంగా,ప్రజలను ప్రేరేపించే విధమైన వ్యాఖ్యలు చేయడం జరిగిందన్నారు.ఈ విధమైన తప్పుడు దుష్ప్రచారం సామాజిక ఐక్యతకు భంగం కలిగించడమే కాకుండా ప్రజల్లో అసహనం,గందరగోళం సృష్టించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.సోషల్ మీడియాను దుర్వినియోగం చేసి,అసత్య ప్రచారం చేయడం ,ప్రజలను ప్రేరేపించేలా,వ్యాఖ్యలు చేయడం శాంతి భద్రతలకు హానికరమని సాయి లోకేష్ అన్నారు. కావున ఆ సోషల్ మీడియా పోస్టుపై వెంటనే విచారించి,తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఎస్పీని కోరారు.అంతే కాకుండా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు సోషల్ మీడియా వేదికలపై విద్వేషాలతో ప్రచారం చేసేవ్యక్తులపైనిఘాపెట్టిచర్యలుతీసుకోవాల న్నారు. ఈకార్యక్రమంలో బీజేపీనాయకులుఎల్లంపల్లి ప్రశాంత్,బండి ఆనంద్,బర్నేపల్లి రవికుమార్, మఠం కిరణ్ కుమార్,కోసూరి భవానిలు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ జి-రాం-జీ పథకం గోడపత్రికల ఆవిష్కరణ

■ ఏప్రిల్ 2026 నుండి 125 రోజుల పనిదినాల కల్పన ■ అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వికసిత్ భారత్ జి రామ్ జి పథకంపై 125 రోజుల ఉపాధి హామీ గోడపత్రికను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సోమవారం ఉదయం పిజిఆర్ఎస్ హాల్ నందు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ జి రామ్ జి పథక అమలుతో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి చెందుతాయన్నారు.గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 01 నుంచి వివిజి రామ్‌జిఅమలు చేస్తుందన్నారు.ప్రస్తుతం జరుతున్న ఉపాధి పనులను ఇంకా పారదర్శకంగా నిర్వహించడంతోపాటు ఉపాధి వేతనదారులకు 125 రోజులు పని కల్పించడం జరుతుందని,రైతులకు వ్యవసాయ పనుల సమయంలో కూలీల కొరత లేకుండా ఉండేందుకు గాను 60 రోజులు ఉపాధి విరామం ప్రకటించడం జరుగుతుం దన్నారు. గ్రామాలలో సుస్థిర అభివృద్ధికి అవసరమైన రోడ్లు ,కాల్వలు పనులను,రైతులకు ఉపయోగపడే భూమి అభివృద్ధి పనులు,పండ్ల తోటల పనులు ఈ కార్యక్రమం ద్వారా అమలు జరుగుతాయని తెలిపారు.ఈ పథకానికి గ్రామస్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అందుకుగాను మార్చి నెల



అఖరు వరకు గ్రామాలలో ప్రచార కార్యక్రమాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కళ్యాణి,డిఆర్ఓ మధుసూదన్ రావు,జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

■ పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.మున్నయ్య ■ ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** పశు సంరక్షణ కోసమే ఉచిత పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తున్నామని వీటిని పశు యజమానులు సద్వినియోగం చేసుకోవాలని పశు సంవర్తక శాఖ జాయింట్ డైరెక్టర్ డా.మున్నయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగసాయిపురం గ్రామంలో ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎర్రగుంట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగరాజు, వైస్ చైర్మన్ జగదీశ్వర్ రెడ్డి లు పాల్గొని పాడి రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. మునయ్య గర్భాశయ వ్యాధులు, ఇతర వ్యాధులకు చికిత్స అందించారు.సీజనల్ వ్యాధుల బారి నుండి పశువులను కాపాడుకోవాలని రైతులకు సూచించారు .తమ పశువులు, ఆవులు, బర్రెలు, గొర్రెలు, మేకలపట్లఅప్రమత్తంగా ఉండి సీజనల్ వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణ పై దృష్టి సారించాలని తెలియజేశారు. ఇబ్బందుల పరిస్థితులలో పశు వైద్య శాఖ అధికారికి తెలియ జేయాలన్నారు.పశువులను పరీక్షించి కావలసిన మందులు



కూడా ఉచితంగా పంపిణీ చేశారు. పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి వరప్రసాద్,పశు వైద్యులు మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్ సుమతి లతోపాటు పాడి రైతులు పాల్గొన్నారు.

# గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవాలి

■ ప్రభుత్వ హాస్పిటల్లోలో కాన్పులు అయ్యేటట్లు చూడాలి ■ ప్రాథమిక వైద్యాధికారిణి డాక్టర్ హేమలత



**దువ్వూరు, మేజర్‌న్యూస్** : గర్భిణీ స్త్రీలు ప్రతి ఒక్కరూ పౌష్టికారం తీసుకోవాలని, ప్రతి నెల పరీక్షలుచేయించుకోవాలనిప్రాథమిక వైద్యాధికారిని డాక్టర్ హేమలత పేర్కొన్నారు.దువ్వూరు ప్రాదమిక అరోగ్య కేంద్రం నందు ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం" దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమలత ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండలం పరిధిలోని అన్ని సచివాలయం పరిధిలో ని గ్రామాలనుండి18మందిగర్భిణీ స్త్రీలు పాల్గొన్నరు, ఈ కార్యక్రమంలో 11మంది హైరిస్క్ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేయడమైనది అం దరికి ఆరోగ్య పరీక్షలు, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, మరియు వారిని ఎత్తు, బరువు, హెచ్ బి గ్రూపింగ్, రక్తపరీక్షలు, యూరిన్, ఆల్బుమిన్, షుగర్ పరీక్షలు చేసినట్లు ల్యాబ్ టెక్నీషియన్ బయన్న తెలిపారు. .ఈకార్యక్రమంలో రక్త హీనత ఉన్న గర్భిణీ స్త్రీలకు అంగన్వాడీ కేంద్రా లలో ఇచ్చే పోషకాలు కల్గిన చిక్కీలు, ప్రోటీన్స్ విటమిన్స్ కల్గిన కోడిగ్రుడ్లు పాలు ఖనిజలవ ణా లు, క్యాల్షియమ్ కల్గిన రాగి పిండితో చేసిన రాగి జావ మొదలైనపోషకాలు కల్గిన ఆహారం తీసుకోవాలని డాక్టర్ గర్భిణీ స్త్రీలకు తెలిపారు.ఆకుకూరలు ప్రతి రోజు తీసుకొనే ఆహారంలో ఉండాలని తెలిపారు. ప్రమాద కర గర్భిణీ స్త్రీలు డాక్టర్స్ పర్యవేక్ష ణలో ఉండాలని వివరించారు.ప్రతిగర్భిణీ స్త్రీప్రభుత్వఆసుపత్రి కివచ్చి కాన్పులు చేయించు కోవాలని అన్నారు. ప్రభుత్వం వారుఅందించేప్రోత్సహకాలుజనని సురక్ష, ప్రధాన మంత్రి మాతృ త్వ వందనయోజన, జనని శిశు సురక్ష యోజన పథ కాల ద్వారా ప్రతి గర్భిణీ స్త్రీ లబ్ధి పొందాలని డాక్టర్ కోరారు..కార్యక్ర మంలో కమ్యూనిటీహెల్త్ఆఫీసర్ విజయ కుమారి, ఆరోగ్య విస్తరణఅధికారిరాజగోపాల్, శాంతకు మారి, మల్లేశ్వరి,శివగశీగరాజు , సిహేచ్ ఓస్, ఏఎన్మ్స్, ఆశా కార్యకర్తలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# 102కు పైగా ఉద్యమి సభ్యత్వ నమోదు చేయించిన పెడకాల

– అభినందించిన యల్లటూరు



**రాజంపేట రూరల్ మేజర్‌న్యూస్** : జనసేన పార్టీ నూతనంగా ప్రారం భించిన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఊటుకూరు పంచాయితీ నుండి పెడకాల సుధాకర్ వందకు పైగా సభ్యత్వాలు చేయించారు. ఇందుకు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జి యల్లటూరు శ్రీనివాసరాజు ఆయన ను ప్రత్యేకంగా అభినందించారు. జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలను ప్రజల్లో మరింత ముందుకు తీసుకుపోయి మరెన్నో సభ్యత్వాలు చేయించాలని ఆయనను ప్రశంసించారు. పెడకాల సుధాకర్ జనసేన పార్టీలో ప్రతి కార్యక్రమంలో ముందుంటు కార్యక్రమం విజయానికి ఎంతో దోహదపడుతుంటారని ఎల్లటూరు శ్రీనివాసరాజు తెలియజేశారు.

# నేడే కలికిరి వారపు సంత వేలం

**కలికిరి మేజర్‌న్యూస్ :**కలికిరి వారపు సంతలో రుసుములు వసూలు చేయడానికి మంగళవారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పంచాయతీ అభివృద్ధి అధికారి అశోక్ తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంచాయతీ కార్యాలయ ఆవరణలో వేలం వేస్తున్నట్లు చెప్పారు. వారపు సంత, దినసరికూరగాయల మార్కె ట్టు, ప్రైవేటు బస్టాండు, జంతు వధశాలల నుంచి రుసుము వసూళ్లకు, పంచాయతీ ఆవరణలోని మినరల్ వాటర్ ప్లాంటు నిర్వహణహక్కులకోసం ఏప్రిల్ 1 నుంచి 2027 మార్చి 21 వరకూ రుసుము వసూలు చేయాల్సి ఉందని వివరించారు. వేలం లో పాల్గొనదలచినవారు ఆయావసూళ్లకుసంబంధించి వేరు వేరుగా బ్యాంకు లో డిపాజిట్లు చెల్లించాల్సివుందన్నారు. డిప్యూటీ ఎంపీడీవో వేలాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు.

# స్త్రీ లేనిదే సృష్టిలో జీవం లేదు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



**పోరుమామిళ్ల మేజర్ న్యూస్** : పోరుమామిళ్లలోని డాక్టర్ ఎస్.వి.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలోపట్టణంలోనిశ్రీవైష్ణవి హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రముఖ సర్జన్ ఎస్. కళ్యాణచక్రవర్తి,డాక్టర్మృదులనిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండిపుట్టుకొచ్చిందని దీనిని ఐక్యరాజ్యసమితి 1980వ సంవత్సరంలో గుర్తించినిర్వహించడం జరిగిందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదని, అసలు సృష్టిలేదన్నారు.ఇంట్లోనూ,వృత్తిలోనూ, రాజకీయాలలో ఒకప్పుడు వెనుకబాటు తనం ఉండేదని ఇప్పుడు అన్ని రంగాలలో మగవారికి సమానంగా ముందుకు వస్తున్నారని హర్షంవ్యక్తంచేశారు.అనంతరం ఎంపీడీవోమహబూబ్ బీ, అంగన్వాడి సూపర్వైజర్ చంద్రకళ, ఏ కస్తూర్బా స్కూల్ టీచర్ పద్మావతి, వైష్ణవి స్కూల్ప్రిన్సిపాల్‌కళ్యాణి,కరెస్పాండెంట్ రామకృష్ణ, టీచర్ ప్రసాద్‌పాల్గొన్నారు.

# వైయస్సార్ సిపి రాష్ట్ర బూత్ కమిటీ సమావేశం



**పులివెందుల మేజర్‌న్యూస్:** తాడేపల్లి లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం బూత్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర బూత్ కమిటీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగాపార్టీకోఆర్డినేటర్ సజ్జలరామకృష్ణారెడ్డిహాజరయ్యారు. కార్యక్రమం లో బూత్ కమిటీ గురించిపలుఅంశాలపై చర్చించడంజరిగింది. ఈసమా వేశంలోబూత్‌కమిటీ రాష్ట్రసంయుక్త కార్యదర్శిదేరంగుల చంద్రమౌళి, బూత్ కమిటీ రాష్ట్రకార్యవర్గం,జిల్లా బూత్‌కమిటీఅధ్యక్షులు,తాలూకాఅధ్యక్షులు పాల్గొన్నారు.

# సర్పంచ్ దుర్వినియోగం చేసిన సొమ్ము రికవరీ ఎప్పుడు?

**పీలేరు మేజర్ న్యూస్ :** పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసి పత్రికలలోకెక్కిన విషయం పాఠకులందరికీ విధితమే. దుర్వినియోగం చేసిన సొమ్ము రికవరీ ఎప్పుడు ఎవరు చేస్తారనే విషయం ఇంతవరకు తెలియకున్నది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీలలో ఎన్నికలు 2022 ఏప్రిల్ నెలలో జరిగాయి. ఇందులో భాగంగా పీలేరు పంచాయతీ ఎన్నికలలో హబీబ్ భాషా అడ్డదారిన ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా సర్పంచ్ తో సహా వార్డు సభ్యులందరూ ఆ పార్టీ వారే ఎన్నికయ్యారు రెండు సంవత్సరముల వరకు పరిపాలన సజావుగా జరిగింది. ఆ తర్వాత అవినీతి ప్రారంభమయ్యింది. సుమారు కోటి నలభై లక్షల రూపాయలు పంచాయతీ నిధులు దుర్యోగం అయినట్లు ఆరోపణలు వచ్చాయి ఈ విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రస్తుత శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్కు జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు



చేశారు ఆయన ఫిర్యాదు మేరకు ఆడిట్ అధికారులు 20 రోజులు పాటు పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేసి సుమారు కోటి నలభై లక్షల రూపాయలు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు. అంతకుముందు ఉపసర్పంచ్ గా ఉన్న జిన్నత్ షఫీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టారు 9 నెలలపాటు సర్పంచ్ గా ఉన్నారు. ఆమె కూడా సుమారు 40 లక్షలు దుర్వినియోగం చేసినట్లు తేలింది. ఇద్దరు సర్పంచులకు సహకరించిన ముగ్గురు పంచాయతీ కార్యదర్శులను అధికారులు సస్పెండ్ చేశారు. సర్పంచ్ హబీబ్ భాషకు చెక్ డ్రాయింగ్ పవర్ రద్దు చేశారు. నాకు ఎలాంటి సంజాయిషి నోటీసు ఇవ్వకుండా చెక్ డ్రాయింగ్ పవర్ రద్దు చేశారని హబీబ్ భాషా హైకోర్టులో రిట్ పిటిషన్ వేశారు పిటిషన్ నెంబర్ 21474 ఆఫ్ 2024 ఉన్నది. రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి,పీలేరు పంచా యతీ కార్యదర్శిని ప్రతివాదులుగా చేర్చారు.కోర్టు వారు పూర్వపరాలను విచారించి 4-9-2024 రిట్ పిటిషన్ కోర్టు వేసినది మొత్తం కోటి 40 లక్షల రూపాయలు పంచాయితీకి చెల్లించవలసి ఉంది. సర్పంచ్ హబీబ్ భాషకు ఇంచార్జ్ సర్పంచిగా జినత్ షఫీకు కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులు ఉన్నాయి రెవెన్యూ రికవరీ చట్టం కింద డబ్బును రికవరీ చేసి అధికారం జిల్లాస్థాయిఅధికారులకుఉంది వీలైనంత త్వరగా డబ్బునువసూలుచేసిగ్రామపంచా యతీలోని మరింత అభివృద్ధికీ వాడవలసిందిగా పీలేరు వాసులుకోరుచున్నారు.ఏప్రిల్‌నెలలోవాళ్ళ కాల పరిమితి ముగియనున్నది జూన్ లేదా జులై నెలలో సర్పంచ్‌వార్డు సభ్యులకు ఎన్నికలు జరగనున్నాయి.

# గ్రామాల్లో ప్రజలకు పోలీస్ అవగాహన

- ఎస్ఐ సుస్మిత



**వీరబల్లి మేజర్ న్యూస్:** గ్రామాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చోరీలు బాల్య వివాహాలపై వీరబల్లి ఎస్ఐ సుస్మిత ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం సాయంత్రం మండల కేంద్రమైన మట్లి గ్రామంలో వడ్డెపల్లి ప్రజలకు పలు అంశాలపై ఎస్ఐ అవగాహన కల్పించారు.ప్రజలు వేరే గ్రామాలకు వెళ్ళినప్పుడు విలువైన ఆభరణాలు నగదు ఉన్నప్పుడు ఇంటి వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఏవైనా చోరీకి గురి కాకుండా ఉండేందుకు ప్రజల అప్రమత్తత అవసరమన్నారు, బాల్య వివాహాలను అరికట్టి తమ పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ఉన్నత చదువులు చదివి ఇంటి వద్ద ఉన్నవారు ఏవైనా ఉద్యోగ అవకాశాలు ఉంటే వెళ్లాలన్నారు. గ్రామాల్లో చిన్న చిన్న వాటికి తగాధపడకుండా ప్రజలు ప్రశాంతంగా జీవించాలన్నారు. ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు పోలీసు వారికి తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవం - ఎస్‌కేఆర్ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



## వివిధ పోటీల్లో ఎస్‌కేఆర్ విద్యార్థినుల విజయం

**కడప మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కడపలోని ఎస్.కె.ఆర్ & ఎస్.కె.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)లో బోటనీ విభాగం, ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ మరియు పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా విద్యార్థినుల కోసం వ్యాసరచన, చిత్రలేఖనం తదితర విభాగాల్లో వివిధ పోటీలను నిర్వహించారు, ఈ పోటీలలో బోటనీ విభాగానికి చెందిన దీపిక వ్యాసరచనలో ప్రథమ స్థానం సాధించగా, ప్రేమ ద్వితీయ స్థానం పొందింది. చిత్రలేఖనం విభాగంలో రోజా ప్రథమ స్థానం సాధించగా, జువాలజీ విభాగానికి చెందిన శ్రీలక్ష్మి ద్వితీయ స్థానం పొందింది. అలాగే పొలిటికల్ సైన్స్ విభాగానికి చెందిన విద్యార్థిని ప్రహర్షిణి కూడా తన ప్రతిభను చాటుతూ విజేతగా నిలిచింది, మార్చి 8న కడపలోని మేడా కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి చేతుల మీదుగా విజేతలకు



బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేమల సలీం భాషా విజేతలను అభినందిస్తూ వారికి సరైన మార్గదర్శనం చేసిన బోటనీ విభాగాధిపతి డాక్టర్ సుబ్రహ్మణ్యం మరియు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థినుల సృజనాత్మకతను మహిళా సాధికారత స్ఫూర్తిని ప్రశంసించారు..

# పట్రా నాయుళ్ల అన్నదాన సదనం ప్రారంభోత్సవం

అన్నదాన కార్యక్రమం నిర్వహించిన ,శ్రీ రామయ్య రైస్ మిల్ అధినేత గడ్డం గంగి నాయుడు కుటుంబం



**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** బ్రహ్మంగారిమఠంలో నూతనంగా ఏర్పాటు చేసిన పట్రా నాయుళ్ల అన్నదాన సదనం ప్రారంభోత్సవం సందర్భంగా వేలాదిమంది పట్రా నాయుళ్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన పట్రా నాయుళ్లకు ఆతిథ్యంగా ఘన స్వాగతం పలికి రుచికరమైన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ పట్రా ప్రగతి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, శ్రీ రామయ్య రైస్ మిల్ అధినేత గడ్డం గంగి నాయుడు కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనతో పాటు గడ్డం రామచంద్ర మరియు గడ్డం కుటుంబ సభ్యులు కూడా భక్తులకు భోజన వసతి ఏర్పాట్లు చేసి సేవాభావాన్ని చాటుకున్నారు.ప్రారంభోత్సవానికి పెద్ద సంఖ్యలో వచ్చిన పట్రానాయుళ్లకు సకల సౌకర్యాలతో భోజనం ఏర్పాటు చేయడంతో వారు గడ్డం గంగి నాయుడు కుటుంబాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గడ్డం రామయ్య ధర్మపత్ని జయమ్మ గార్ల కుమారులు గంగి నాయుడు, రామచంద్ర కుటుంబ సభ్యుల సేవాభావాన్ని కొనియాడారు.

# ఇది మా బ్రాండ్ అంటున్న బీ మఠం మఠాధిపతి..

- చక్కబెట్టేందుకు మందిరం నుంచి బయటకు

**బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ :** మఠాధిపతి అంటే కేవలం మహా నివేదన మందిరానికి పరిమితం కాదు భక్తులకు అందుతున్న సేవలు పరిసరాలు ఇకనుంచి పరిశీలిస్తూ ఉంటాం భక్తులకు నాణ్యమైన భోజనంతోపాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆలయ పరిసరాలను తీర్చిదిద్దుతాం . ఇది మా బ్రాండ్ అంటూ మహా నివేదన మందిరం నుంచి బయటకు వచ్చారు మఠాధిపతి వీరధర్మజ వెంకటాద్రి స్వామి భక్తులకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్లే అని భావిస్తూ ప్రతిరోజు ఏదో ఒక సమయంలో మఠం పరిసరాలు పరిశీలిస్తు సిబ్బందికి తగు సూచనలు ఇస్తున్నారు ఆయన. గతంలో మఠాధిపతులు ఇలా బయటకు వచ్చి పరిశీలించడం తెలుసుకోవడం అరుదుగా జరిగేది యువకుడు విద్యావంతుడైన పిపిఎన్ ప్రసాద్ తో కలిసి మార్పు తీసుకురావాలని దృఢ సంకల్పంతో ఎవరు ఏమనుకున్నా ముం దుకు సాగుతున్నారు సోమవారం మధ్యాహ్న సమ



యంలో నిత్యాన్నదానాన్ని పరిశీలించి భక్తులకు అందుతున్న ఆహార భోజనాలను పరిశీలించారు రసీదులను తనిఖీ చేసి బ్రహ్మంగారు మఠానికి వచ్చేభక్తులకురుచికరమైనభోజనంతోపాటు ఆధ్యాత్మికతను అందించేలా ప్రయత్నించాలని సిబ్బందిని ఆదేశించారు గతానికి భిన్నంగా వీరు చేస్తున్న ప్రయత్నానికి కందిమల్లాయపల్లె పురప్రజలు బ్రహ్మంగారి భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .

# కొత్తపేటలో 'పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్' అవగాహన కార్యక్రమం

**ఖాజీపేట మేజర్‌న్యూస్ :** ఖాజీపేట మండలం సి.కొత్తపేట గ్రామంలో సోమవారం తిరుపతిలోని ఎస్వి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు 'పార్టిసిపేటరీ రూరల్ అప్రైసల్ (పిఆర్‌ఏ)' కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజలే తమ గ్రామ పరిస్థితులు, సమస్యలు, వనరులపై చర్చించి పరిష్కార మార్గాలను కనుగొనే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి డాట్ కేంద్ర సమన్వయకర్త డాక్టర్ కృష్ణప్రియ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మిరప పంటలో వచ్చే నల్ల తామర పురుగు నియంత్రణకు నీలిరంగు జిగురు అట్టలను ఎకరాకు 10 నుంచి 20 వరకు ఏర్పాటు చేయాలని రైతులకు సూచించారు. దీంతో పురుగుల ఉధృతి తగ్గుతుందని తెలిపారు.విద్యార్థినులు చదువుతోపాటు గ్రామ స్థాయిలో ప్రత్యక్షంగా వ్యవసాయ అనుభవాన్ని పొందడం ద్వారా రైతుల సమస్యలు, వ్యవసాయ పరిస్థితులపై అవగాహన పెంపొందించుకోవచ్చని తెలిపారు. రైతులు, గ్రామస్తులతో వ్యవసాయంపై చర్చలు నిర్వహించి వారి అనుభవాలను తెలుసుకోవాలని సూచించారు. రాబోయే కాలంలో వ్యవసాయం ప్రజల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్వి వ్యవసాయ కళాశాల విద్యార్థినులు పి.సాయి పూజిత, ఎన్.నవిత, జి.శ్రుతి, కె.శ్రావణి, సి.చందన, వి.వైష్ణవి పాల్గొన్నారు. గ్రామస్తులు, రైతులు హాజరయ్యారు.



# లింగాలలో కుక్కల బెడద తీవ్రం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి




## పట్టించుకోని అధికారులు

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని స్థానిక లింగాల గ్రామంలో ఇటీవల కాలంలో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతూ ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం సమయాల్లో వీధులలో గుంపులుగా తిరిగే కుక్కలు చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లడానికి భయపడే పరిస్థితిని కల్పిస్తున్నాయి. కొన్నిసార్లు కుక్కలు వెంబడించడం, మొరుగుతూ భయపెట్టడం వంటి ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గత ఐదు నుంచి ఆరు నెలలుగా పార్నపల్లి, లింగాల, ఎగువపల్లి తదితర గ్రామాల్లో కూడా కుక్కల బెడద పెరిగినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొన్ని చోట్ల చిన్నపిల్లలు, పెద్దలు కూడా కుక్కల కాటుకు గురై అవస్థలు పడిన ఘటనలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. దీంతో గ్రామ ప్రజల్లో భయం మరింత పెరిగింది.గ్రామంలోని పాఠశాలలకు వెళ్లే చిన్నారులు, పనుల నిమిత్తం బయటకు వెళ్లే మహిళలు ఈ సమస్య వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీధుల్లో కుక్కల సంఖ్య పెరగడంతో ఎప్పుడైనా ప్రమాదాలు జరిగే అవకాశముందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత గ్రామ పంచాయతీ అధికారులు మరియు పశుసంవర్ధక



శాఖ అధికారులు వెంటనే స్పందించి వీధి కుక్కల సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. కుక్కలను పట్టుకొని ఇతర ప్రాంతాలకు తరలించడం లేదా అవసరమైన చర్యలు చేపట్టి గ్రామ ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ విషయంపై స్నేహిత అమృత హస్తం సేవా సమితి సభ్యుడు షేక్ మస్తాన్ భాషా మాట్లాడుతూ గ్రామప్రజలభద్రతదృష్ట్యా అధికారులు త్వరితగతిన స్పందించిసమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

# ఎన్నికల హామీలు అమలు చేయకుంటే కూటమి ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవు

– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ డిమాండ్




**కడప రిమ్స్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఉగాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుంటే చలో విజయవాడ నిర్వహిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు ఎన్నికల ప్రచారంలో అనేక హామీలు ఇచ్చారని వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని నిరుద్యోగులను విస్మరిస్తే ప్రభుత్వానికి శంకరగిరి మాన్యాలు తప్పవని డివైఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ తెలిపారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని,నిరుద్యోగ భృతి కల్పించాలని కోరుతూ డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం కడప కలెక్టరేటు వద్ద డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ప్రచారంలో నిరుద్యోగులకు అనేక హామీలు ఇచ్చారన్నారు. నారా లోకేష్ యువగలం పాదయాత్రలో అధికారం లోకి వస్తె ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ ఇస్తామని,సూపర్ సిక్స్‌లో భాగంగా నిరుద్యోగులకు 3000 రూపాయలు భృతి ఇస్తామన్నారు రెండు సంవత్సరాలు దాటుతున్న ప్రభుత్వం ఏర్పడి ఇంత వరకు రెండు జనవరి లు అయిపోయాయి జాబ్ రాలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇప్పటి వరకు ఒక్కొక్కరికి 90,000 బాకీ అన్నారు. గత ప్రభుత్వం లో జాబ్ నోటిఫికేషన్ లేక విసుగెత్తి,అలసిపోయి ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో చిత్తు చేశారన్నారు. ఇప్పుడు అదే పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ ప్రభుత్వంలో 16,000 పోస్టులతో ఒక్క డీఎస్సీ తప్ప ఇంకేమి లేదన్నారు. అసెంబ్లీ సాక్షిగా 6లక్షల ఉద్యోగాలు ఇచ్చామని అబద్ధాలు చెబుతున్నారు అన్నారు. మాకు కావాల్సింది పేపర్ రాతలు కాదు ఉద్యోగాలు అన్నారు. నిరుద్యోగ యువతకు జాబ్ నోటిఫికేషన్ లేక,వయో భారంతో మానసిక ఒత్తిడితో తల్లిదండ్రులకు భారమై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రభుత్వం వయో పరిమితి 47 సంవత్సరాలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఉగాదికి నోటిఫికేషన్ ఇవ్వకుంటే చలో విజయవాడ నిర్వహిస్తాం అని హెచ్చరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐజిల్లాఉపాధ్యక్షులు గండి. సునీల్, సహాయ కార్యదర్శి ఎస్కె.ఆదిల్,నగర కార్యదర్శి విజయ్,ఉపాధ్యక్షులు పెద్దన్న,జిల్లా మహిళా కన్వీనింగ్ నాయకురాళ్లు,ఫాతిమా, నాగేశ్వరి స్నేహలత,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్ద పీట

ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గానికి సంబంధించి 25వ విడత 59మందిలబ్ధిదారులకు 53.00 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం "ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్" దిశగా దృఢంగా ముందుకు సాగుతోందని, పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అండగా నిలుస్తూ,అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు నిరంతరం కొనసాగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొండయ్య, కౌన్సిలర్ కమాల్ బాషా, మాజీ కౌన్సిలర్ వద్ది బాలుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను పరిష్కారం చేస్తాం..

– తహసిల్దార్ యెమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)' కార్యక్రమంలో, ప్రజల నుండి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరిస్తామని తహసిల్దార్ సంజీవరెడ్డి పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలు, వన్ బి,అడంగల్, తదితర సమస్యలను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. సమస్యలను చట్టపరిధిలో తక్షణమే పరిష్కరించి, బాధితులకు న్యాయం అందించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. సమస్యలు ఇక్కడ పరిష్కారం కాకపోతే ఆర్డీవో , కలెక్టర్ కార్యాలయాలకు అర్జీలను పంపి పరిష్కరిం చేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయాల పాలైన సంఘటన ప్రొద్దుటూరు పట్టణంలో చోటు చేసుకుంది. ఈ విషయమై పూర్తి వివరాల్లో కెళితే... చాపాడు మండలం చెంచుపల్లి గ్రామానికిచెందినచక్రకోళ్ల పాముూలేటి సోమవారం తన స్వంత పని నిమిత్తంప్రొద్దుటూరుకువచ్చి పనులు ముగించుకొని తిరుగు ప్రయాణంలో తమ ఇంటికి వెళుచుండగా సుధ థియేటర్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలపాలైనట్టు వివరించారు. గమనించిన అక్కడున్న స్థాని కులు ఆటోలో జిల్లా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. సంఘటనపై జిల్లాఆసుపత్రిలో అవుట్ పోస్ట్ పోలీసులు కేసు నమోదు చేసుకున్నామన్నారు.

# భూహక్కుదారులు లేకుండా చేసిన సబ్ డివిజన్ రద్దుపరచాలి

– బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని వినతి – జిల్లా కలెక్టరుకి ఫిర్యాదు చేసిన బాధితులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి మండలం,బసినికొండ గ్రామ పరిధిలోని సర్వే నెం. 1058/4 విస్తీర్ణం 1.99 ఎకరాలలో 0.99 ఎకరాలు బసినికొండ గ్రామ శ్రీపరిధిలో అప్పటి మండల సర్వేయర్ భూమి యజమానులను సంప్రదించకుండా జిపిఏ హోల్డర్లకు అనుకూలంగా తప్పుడు సబ్ డివిజన్ చేసిన విషయం పైన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో బాధితురాలు జిల్లా కలెక్టరుకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితులు ఎం.శాంతా కుమారి, ఎం. రవీంద్ర,ఎన్.సహదేవ నాయుడు, ఎస్.కృష్ణమూర్తి, శ్రీనివాసులు రెడ్డిలు మాట్లాడుతూ మదనపల్లె మండలం బసినికొండ గ్రామ పరిధిలోని సర్వే నెం.1058/4లో ఏర్పాటు చేసిన లేఅవుట్లో హౌస్ ప్లాట్లు కొనుగోలు చేసిన వ్యక్తులమన్నారు. ఈ సర్వే నెంబర్ మొత్తం విస్తీర్ణం 1.99 ఎకరాలు ఉండగా అందులో 0.99 ఎకరాలు బసినికొండ గ్రామ పరిధిలో ఉన్నదని గుర్తు చేశారు. అయితే ఈ భూమికి సంబంధించి అప్పటి మండల సర్వేయర్ భూమి యజమాను లను సంప్రదించకుండా జిపిఏ హోల్డర్లకు అనుకూలంగా సబ్ డివిజన్ నిర్వహించినట్లు ఆరోపించారు. ఎపి సర్వే అండ్ బౌండరీస్ యాక్ట్ 1923 ప్రకారం భూమి యజమానులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో కొలతలు వేయాలని వున్నా వాటిని పాటించకుండా సబ్ డివిజన్ చేయడంతో లేఅవుట్లలో ప్లాటు కొనుగోలు చేసిన మాకు భవిష్యత్తులో హక్కుల విషయంలో సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున సర్వే నెం.1058/4కు సంబంధించి సబ్ డివిజన్ పై సమగ్ర విచారణ జరపాలని,ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా చేసిన అప్పటి మండల సర్వేయరుపై చర్యలు తీసుకోవాలని కోరారు. భూమికి సంబంధించిన రెవెన్యూ రికార్డులనుపరిశీలించివాస్తవ పరిస్థితిని నిర్ధారించాలని,లేఅవుట్లో ప్లాట్లుకొనుగోలుచేసిన వారి హక్కుల రక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** రోటరీ క్లబ్ ప్రొద్దుటూరు ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వరరెడ్డిఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిఇన్నర్ వీల్ క్లబ్ సభ్యురాలు కొవ్వూరు జయమ్మ, అమరాపురం జ్యోతిర్మయి లకు ఉత్తమ మహిళా పురస్కారాలు అందజేసి సగౌరవంగా సత్కరించారు. వీరితో పాటు ముఖ్య అతిథులు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి భారతి వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి సభ్యురాలు దీనా మార్గరెట్ మనిశయన కళ్యాణి సుగుణ కోనేటి సునంద జి భారతీదేవి కృష్ణ సౌమ్య శ్వేత స్వాతి జి హరిప్రియ లను సాంప్రదాయ పద్ధతిలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ బి భారతి రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సీనియర్ రొటేరియన్ కొవ్వూరు రమేష్ రెడ్డి, రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర శర్మ, సెక్రటరీ షేక్ బాబా, ట్రెజరర్ దొంతు బాలాజీ, కొవ్వూరు రవికుమార్ రెడ్డి, డాక్టర్ జి రాజా రామ్మోహన్ రెడ్డి, గుర్రం రామకృష్ణ, వి.రవికుమార్, కొవ్వూరు సురేష్ రెడ్డి, కొవ్వూరు నివాస్ రెడ్డి, గండ్లూరు నాగరాజ శర్మ, గూడూరు బాలుడు, సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ప్రసాద్ రెడ్డి, సభ్యులు కుల్లాయి స్వామి జేమ్స్ శ్రీకాంత్ విష్ణు కార్తీక్ ప్రణీత్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దళితులపై అగ్రవర్ణాల దౌర్జన్యాలను అరికట్టాలి

– బాధితురాలు సరస్వతికి న్యాయం చేయాలి – మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శనం డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** దళితులపై అగ్రవర్ణాల దౌర్జన్యాలను అరికట్టాలని,కలికిరి మండలం మర్రికుంటపల్లె పంచాయతీ,మల్లిరెడ్డి పల్లెలో లేట్ నాగరాజు సతీమణి సరస్వతికి న్యాయం చేయాలని సోమవారం జిల్లా కలెక్టరుకి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ యమలా సుదర్శనం విజ్ఞప్తి చేశారు. సోమవారం బాధితురాలితో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యమలా సుదర్శనం మాట్లాడుతూ సరస్వతి భర్త నాగరాజుకు వారి పూర్వీకులు నుండి సంక్రమించిన భూమి సర్వే నెం 124/2లో 0–95 సెంటు మరియు సర్వే నెం.122,123 లో మొత్తం 4–50 ఎకరాలు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల నాగరాజు మృతి చెందారని,వాల్మీకిపురం జర్రావారిపల్లెలో కాపురమున్న భూదేవి రెడ్డి భార్య యర్రంరెడ్డి హేమలత మరియు మల్లిరెడ్డిపల్లిలో నివాసముం టున్న గెలసం రామచంద్రారెడ్డి ప్రస్తుతం కలకడలో ఉపాధ్యాయుడు పనిచేస్తున్నారని అతని భార్య నిర్మలలు సర్వే 124/2 విస్తీర్ణం 0–95 సెంట్ల భూమిని వారికి బదలాయింపు చేయాలని వేధిస్తున్నారన్నారు. జర్రావారి పల్లె హేమలత ప్రతి సోమవారం కలెక్టర్,జె.సి వద్దకు వెళ్లి తప్పుడు పిర్యాదు చేసి వాటి భూముల్ని రద్దుచేయాలని కోరుతున్నారన్నారు. టీచర్ రామచంద్రారెడ్డి వీలయినప్పుడల్లా వచ్చి సరస్వతికి చెందిన భూముల్ని వారికి స్వాధీనం చేయాలని లేకుంటే పిర్యాదులపై పిర్యాదులుచేస్తామని హెచ్చరిస్తున్నార న్నారు. హేమలత సరాసరి భూమి వద్దకు వచ్చి దుర్భాషలాడుతూ దళితులకు భూములు ఎందుకని ఇష్టానుసారం మాట్లాడుతోందన్నారు. ఈ మధ్యకాలంలో నాటిన ఒక ఎకరా వరిమడిని ధ్వంసం చేయించారని, వారు పెంచిన 10 టేకు చెట్లు 12 టెంకాయ చెట్లు,3 మామిడిచెట్లు,4 సపోటా చెట్లు ధ్వంసం చేస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమన్నారు. వారి పొలం ప్రక్కన హేమలతమ్మ, నిర్మలమ్మల పొలం ఉందని,ఏదోవిధంగా సరస్వతమ్మ పొలాన్ని కలుపుకోవాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. అసలే భర్త చనిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరస్వతమ్మపై తప్పుడు ఫిర్యాదులు చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని,కులం పేరుతో దూషిస్తున్న రామచంద్రా రెడ్డి భార్య నిర్మలమ్మ,జర్రావారి పల్లెలో ఉన్న హేమలతమ్మలపై తగు చర్యలు తీసుకుని సరస్వతమ్మకు న్యాయం చేయాలని మాల మహానాడు తరపున జిల్లా కలెక్టరుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు గుండాల మనోహర్,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోషకాల గని పుచ్చకాయ : వేసవిలో దొరికే సీజనల్ ఫ్రూట్




**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పుచ్చకాయ ఎక్కడ పుట్టిందో కచ్చితంగా చెప్పలేకున్నా, ఈజిప్టులో 5 వేల సంవత్సరాల క్రితమే పుచ్చను పండించిన ఆధారాలున్నాయని చెబుతారు. అప్పటి ఫారో చక్రవర్తులకు పుచ్చ కాయ రుచి ఎంతగానో నచ్చడం వలనే ఇవి వాళ్ళ గోడలమీద ఉన్న చిత్రాలలో చోటు చేసుకోగలిగింది. సమాధుల్లోనూ పచ్చకాయల్నిఉంచేవారట. పుచ్చ 13వ శతాబ్దాని కల్లా యూరప్కు విస్తరించింది. మనదేశానికి సా.శ. 4వ శతాబ్దంలో వచ్చిందని చరిత్రకారులు చెబుతున్నప్పటికీ ఇది ఇక్కడే పుట్టిందన్న వాళ్ళు లేకపోలేదు. శుశ్రుతుడు తన 'శుశ్రుత సంహిత'లో సింధూ నదీతీరంలో దీన్ని విరివిగా పండించినట్లు పేర్కొన్నాడు. అందులో దీన్ని 'కళింద' లేదా 'కళింగ'గా వ్రాసాడాయన. పొడిగా ఉండే ఉష్ణ వాతావరణంలో పండే పుచ్చ ఎలాంటి నేలతోనయినా ఇట్టే జోడీ కట్టేస్తుంది. అందుకే ఇది ప్రపంచమంతా అల్లుకుపోయింది. అమెరికన్లకు ఇది 17వ శతాబ్దంలో పరిచయం అయ్యింది.

పోషకాలమయం...ఎండలో దాహార్తిని తీర్చుకోవాలంటే మొదట ప్రాధాన్యం ఇచ్చేది ఎర్రని పుచ్చకాయలకే. అన్ని సీజన్లలోనూ ఇవి దొరుకుతున్నా ఈ కాలంలో లభ్యమయ్యే వాటికి నాణ్యత, రుచీ ఎక్కువ. బి విటమిన్లు, పొటాషియం పుష్కలంగా ఉండే పుచ్చకాయ నుంచి ఎలక్ట్రోలైట్లు సమృద్ధిగా అందుతాయి. బి విటమిన్లు శరీరానికి శక్తినందిస్తే.. పొటాషియం గుండెకు మేలు చేస్తుంది. వడదెబ్బ బారినపడి శరీరం నిస్తేజం అయిపోకుండా కాపాడుతుంది. వేడికి కమిలిన చర్మానికి చల్లని పుచ్చకాయ గుజ్జును రాస్తే తిరిగి చర్మం నిగారింపు సంతరించుకుంటుంది.

పుచ్చలో పోషక పదార్థాలు...ముదురు ఎరుపు లేక గులాబీ రంగు ఉన్న పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్,బీటాకెరోటిన్లుపుష్కలంగా దొరుకుతాయి. వీటిని మన శరీరం ఏ-విటమిన్గా మారుస్తుంది. వీటితో పాటు విటమిన్-బి6, విటమిన్-సీ, పీచు పదార్థాలు కూడాదొరుకుతాయి. మిగిలిన పండ్లకన్నా వీటిలో నీటి శాతం ఎక్కువ. సుక్రోజ్తో పాటు కొంతమేరకుఫ్రక్టోజ్,గ్లూకోజ్లు ఇందులో లభిస్తాయి. 100 గ్రా. పుచ్చకాయ గుజ్జులో...నీరు - 95.2 గ్రా.ప్రోటీన్ - 0.3 గ్రా.కొవ్వు పదార్థాలు - 0.2 గ్రా.పీచు పదార్థాలు - 0.4 గ్రా.కెరోటిన్ - 169 మైక్రో గ్రా.సి విటమిన్ - 26 మి.గ్రా.కాల్షియం - 32 మి.గ్రా.ఫాస్ఫరస్ - 14 మి.గ్రా.ఇనుము - 1.4మి.గ్రా.సోడియం-104.6మి.గ్రా. పొటాషియం - 341 మి.గ్రా.శక్తి - 17 కిలోకాలరీలు

ఆరోగ్యానికి పుచ్చ...కాల్షియం, సోడియం, మెగ్నీషియం, పొటాషియం, క్లోరిన్, కెరోటిన్, రకరకాల విటమిన్లకు నెలవు కర్బూజా పండు. తన క్షారగుణంతో శరీరంలో ఎక్కువగా ఉన్న ఆమ్లాల్నీ వ్యర్థపదార్థాల్నీ తగ్గిస్తుంది. శరీరంలో కాల్షియం నిల్వ సామర్థ్యాన్ని పెంచి కీళ్లనొప్పుల్నీ వాతరోగాన్నీ నియంత్రిస్తుంది. మూత్రంలో యూరిక్ ఆమ్లాన్నీ తగ్గిస్తుంది. ఎన్నోరకాల ఖనిజలవణాలున్న కర్బూజా పండును బాలింతలకు తినిపిస్తే బాగా పాలు పడతాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ ఈ ఫలం సాయం చేస్తుంది.

రక్తపోటు...రక్త పోటు ఉన్నవారు పుచ్చకాయ తింటే ఎంతో మేలు. ఇందులో ఉండే పొటాషియం, మెగ్నీషియంలే ఇందుకు కారణం. పుచ్చకాయలో 92 శాతం ఆల్కలైన్ వాటర్ ఉంటుంది. ఈ నీరు శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. మూత్రపిండాలు, మూత్రనాళాల్లో ఇబ్బందులు ఉన్నవారికి పుచ్చకాయ వరం లాంటిది. లోపలంతా గింజలతో నిండి ఉండి ఈ కర్బూజలో అనేక లాభాలు ఉన్నాయి. టొమాతో ల మాదిరిగా దీనిలో లైకోఫిన్ అనే యాంటి ఆక్షిడెంట్ ఉంటుంది . ఒక గ్రాము టమాటోలో 40 మైక్రో గాములుంటే కర్బూజాలో 72 మైక్రోగ్రాములు ఉన్నది .

పుచ్చల్లో రకాలు...ప్రపంచ వ్యాప్తంగా 1200 పుచ్చరకాల్ని పండిస్తున్నారు. వాటిల్లో కొన్ని నూర్జహాన్,షర్బత్-ఎ-అనార్ ,అనార్కలీ ,షుగర్బేబీ (మహారాష్ట్రలోని అమెరికా రకం)అసాహీ యమటో (పశ్చిమబెంగాల్లోనిజపాన్ రకం)నందారి (ఆంధ్ర ప్రదేశ్ లో పండించే రకం)రెడ్ టైగర్ ఆల్ స్వీట్ వాల్ పెయింట్

ఇంకొంత... అమెరికన్లు పుచ్చను పండించడంలో ఆఫ్రికన్లతో పోటీ పడి రక రకాల ప్రయోగాలు చేస్తూ విత్తుల్లేని పుచ్చని రూపొందించడంలో్తో పాటూ, ఎరుపు, పసుపు, గులాబీ రంగుల్లో పుచ్చల్ని పుట్టించారు. పుచ్చల ఉత్పత్తిలో అమెరికా నాలుగవ స్థానం. సులభంగా పెట్టెలలో పెట్ట వచ్చున్న కారణంగా గాజు పెట్టెల సహాయంతో జపాన్లో చతురస్రాకార పుచ్చల్ని పండిస్తున్నారు. తీగకు పిందె దశలో వున్నప్పుడే కావలసిన పరిమాణంలో ఒక దీర్ఘ చతురస్రాకారపు చెక్క పెట్టెను తెచ్చి తీగకు వున్న పిందెను ఆ పెట్టెలో వుండేటట్టు అమార్చితే అందులోని చిన్నగా వున్న పుచ్చ కాయ కాలానుగుణంగా పెరిగి పెద్దదై పెట్టె అంచులు అడ్డంగా వున్నందున క్రమంగా అది పెట్టె ఆకారంలోకి మారి దీర్ఘ చదరంగా తయారవుతుంది. పక్వానికొచ్చాక వాటిని కోసు కుంటారు. ఇటు వంటివి చూడ డానికి ప్రత్యేకంగా వుండటమే కాకుండా... పెట్టెలలో పెట్టి రవాణా చేయడానికి అనువుగా వుంటాయి. రవాణ సమయంలో కాయల మధ్య ఖాళీ స్థలం వృదా కాదు. చైనా జపాన్లలో ఇంటికి వచ్చే అతిథులు ఎక్కువగా తెచ్చే బహుమతి పుచ్చకాయ ఇజ్రాయెల్, ఈజిప్టు దేశలలో తియ్య తియ్యని పుచ్చ ముక్కలకు ఉప్ప ఉప్పగా ఉండే చీజ్ ముక్కలు చేర్చి తింటారు. సాదారణ పుచ్చకాయ బరువు 5 - 10 కేజీలకు భిన్నంగా అమెరికాలో ఎక్కువగా 20 కేజీలు ఉండే పుచ్చల్ని పెంచుతారు. అమెరికాలోని ఎరింగ్టన్ కు చెందిన బిల్ కార్సన్ 119 కిలోల బరువున్న పుచ్చ కాయను పండించాడు. పుచ్చలు ఎక్కువగా డిసెంబరు నుంచి మే వరకు బాగా కాస్తాయి.

## కడప మేడే మహా సంకల్ప గర్జనను జయప్రదం చేయాలి

### శ్రీయపురెడ్డి వెంకట జనార్ధన రెడ్డి పిలుపు



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్;** సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలనే డిమాండ్తో మే 1న కడపలో నిర్వహించనున్న మేడే మహా సంకల్ప గర్జనను విజయవంతం చేయాలని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు ఆంధ్రప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి శ్రీయపురెడ్డి వెంకట జనార్ధన రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక హోమస్ పేట లోనీ సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులు రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక భద్రత కోల్పోతున్నారని, ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మే 1న కడపలో జరిగే ఈ మహా సంకల్పము గర్జనలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం సీపీఎస్ రద్దు ఉద్యమానికి మరింత బలం చేకూరుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జి. హరీంద్ర మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులు, ఉపాధ్యాయులు మేడే కార్యక్రమానికి భారీగా తరలివచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమావేశంలో గండికోట బాబా, ఎర్రగుడి రిజ్వాన్, సాన వెంకట రమణయ్య, రోషన్ జమీర్, పాలాది వెంకట స్వరూప్కుమార్, టీ.మధుసూదన్, బొజ్జా బాలయ్య, మోడబోయిన పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలపై గ్యాస్ భారం తగదు, ప్రభుత్వమే భరించాలి : సిఐటియు డిమాండ్



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** వంట గ్యాస్ సిలిండర్కు 60 రూపాయలు వాణిజ్య సిలిండర్కు 115లు కేంద్ర ప్రభుత్వం పెంచడాన్ని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిహెచ్ చంద్రశేఖర్, తీవ్రంగా ఖండించారు. తిరుపతి జిల్లా రైల్వే కోడూర్ సిఐటియు ఆఫీసులో సోమవారంవిలేకరులతోమాట్లాడుతూ ఇరాన్పై అమెరికా, ఇజ్రాయెల్ దాడి, రష్యా నుండి ఆయిల్ కొనుగోలుపై ఆంక్షలు నేపథ్యంలో ఈ ధరల పెంపుదల ప్రజలపై శరాఘాతంగా మారింది. ఈ యుద్ధాన్ని ఖండించి నిలుపుదల చేయించడంలో మోడీ ప్రభుత్వం విఫలమైంది. ఆ భారాన్ని నేడు ప్రజలపై నెట్టడం ఘోరం. ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న తరుణంలో ధరలు పెరిగి సతమతమవుతున్న సామాన్యులపై వంట గ్యాస్ ధర పెంపు పెద్ద దెబ్బ అని అన్నారు. ఈ గ్యాస్ ధర భారం సామాన్యులపై పడకుండా ప్రభుత్వమే భరించాలని ఆయన అన్నారు. అలాగే ఉపాధి కోసం తోపుడు బళ్ళు, ఇతర చిన్న చిన్న వ్యాపారాలతో పొట్ట గడుపుకుంటున్న చిరు వ్యాపారులను వాణిజ్య సిలిండర్ ధర పెంపు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. అంతేకాక అసంఘటితకార్మికులు స్వల్ప ఆదాయాలు కలిగిన వారు కొనుక్కునే టిఫిన్, కర్రీ తదితర ఆహార ధరలు కూడాపెరుగుతాయి. అన్ని విధాల ప్రజా జీవితాన్ని ఘోరంగా నష్టపరిచే గ్యాస్ ధర పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర ప్రభుత్వ మనుగడకు మద్దతిచ్చిన టిడిపి కూడా ఒత్తిడి చేయాలని కోరారు. గ్యాస్ పెంపు బారాలు ఉపసంహరించే వరకుపోరాడాలనిపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, సిఐటియు మండల నాయకులు, కర్రతోటి. హరినారాయణ,ఓబులవారిపల్లి, మండల కన్వీనర్, నాగిపోగు. పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధిత కుటుంబానికి అండగా సీఎం సహాయనిధి మంజూరు



**కడప మేజర్‌న్యూస్ :** నగరానికి చెందిన గులాబ్ జాబున్ అనే మహిళ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు. తమకు వైద్యం చేయించుకునే స్తోమత లేదని సదరు మహిళా కుటుంబ సభ్యులు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి గారిని కలిసి తమ ఆవేదనను విన్నవించి, సీఎం సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన ఎమ్మెల్యే మాధవి వెంటనే స్పందించి కేవలం మూడు రోజుల్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించారు. సోమవారం టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాధవి క్యాన్సర్ బాధిత కుటుంబ సభ్యులకు ఆ చెక్కును అందజేశారు. ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ, త్వరితగతిన సాయం అందించినఎమ్మెల్యేచొరవపైసర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

## ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### పులివెందుల అర్బన్ సీఐగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ్



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీరామ్ అన్నారు. సోమవారం ఆయన పులివెందుల అర్బన్ సీఐగా పదవి బాధ్యతలు చేపట్టారు. అంతకుమునుపు పులివెందుల డిఎస్పి మురళి నాయక్ ను కలసి అనంతరం ఆయన అర్బన్ సీఐగాపదవి బాధ్యతలుచేపట్టారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించనని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మీ సమస్యలు ఏమైనా ఉంటే స్వయంగా నా దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరించేందుకు చేస్తానని పిలుపునిచ్చారు . అనంతరం ఆయన చాంబర్లో పులివెందుల పోలీసులతో సమావేశం నిర్వహించి, వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు.

# జగద్విజేత భారత్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** కళ్ళెం లేని గుర్రంలా భారత క్రికెట్ జట్టు సృష్టించిన ఉరుములు మెరుపుల్లాంటి పరుగుల వరదతో పాత రికార్డులన్నీ పటాపంచలు చేసిన సూర్య సేన సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టి ముచ్చటగా మూడోసారి ప్రపంచ క్రికెట్ కప్ ను భారతదేశానికి అందించి మూడు టి-20 ప్రపంచ క్రికెట్ కప్ లు సాధించిన ఏకైక జట్టుగా 2007 లో మహేంద్ర సింగ్ ధోనీ, 2024లో రోహిత్ శర్మ, 2026లో సూర్యకుమార్ నాయకత్వంలో విజయదుందుభి మ్రోగించి ఆతిథ్యమిచ్చిన జట్టు కప్ గెలవదనే అపప్రదను తొలిగించి భారత క్రికెట్ కీర్తికిరీటంలో మరో కలికితురాయిని చేర్చిన శుభసందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం మన భారత క్రికెట్ జట్టు మరెన్నోసంచలనాలుసృష్టించాలనినియోజకవర్గనందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకట సుబ్బయ్య, కార్యదర్శులు తుపాకుల రసూల్, డాక్టర్ మచ్చా నాగభూషణం, గంగుల కృష్ణచైతన్యరెడ్డి, ఓ.కోదండ రాముడు, కడప పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పామహబూబ్ బాష, మహమ్మద్ రఫీ, కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలకు పగటిపూటే నాణ్యమైన విద్యుత్తు

## - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన అగ్రహార సహకార సంఘం అధ్యక్షులు గుర్రంపాటి. హరినాథ్ రెడ్డి



ఖాజీపేట మేజర్ న్యూస్ : మైదుకూరు నియోజకవర్గం లోని రైతన్నలకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ ను అందించడానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృషి చేయడం అభినంద నీయమని అగ్రహార సహకార సంఘం అధ్యక్షులు, మండల టిడిపి సీనియర్ నాయకులు గుర్రంపాటి హరినాథ్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పగటిపూటనే రైతులకు 9 గంటల నిరంతరాయంగా విద్యుత్ ను అందించాలని ఎమ్మెల్యే సంకల్పించడం శుభపరిణామం అన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నాణ్యమైన విద్యుత్తు రైతులకు అందించాలని ఆదేశాలు ఇవ్వడం మైదుకూరు నియోజకవర్గం ప్రజల అదృష్టం అన్నారు. మైదుకూరు నియోజకవర్గ రైతాంగం తరపున ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

# మహిళలకు 2 నెలల ఉచిత కుట్టు శిక్షణ తరగతులు ప్రారంభం

## - శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహకారం




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో మదనపల్లె బికె పల్లిలోని ధాత్రి కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం 30 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణకు శ్రీకారం చుట్టారు.ఇందుకు సహకరిస్తున్న శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ కి మహిళలందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.టైలరింగ్ 20 సంవత్సరాల అనుభవం కలిగిన మహిళా నిష్ణాతులచే ప్రత్యేక బోధన ఉంటుందని ధాత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ స్వాతి చక్రపాణి తెలియజేశారు.ఈ శిక్షణ మహిళల ఆర్థిక స్వాలంబనకు దోహదపడుతుందని ఆమె స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో 30 మంది టైలరింగ్ నేర్చుకోబోవు మహిళలు,ట్రైనర్ అఖిల,అసిస్టెంట్ ట్రైనర్ వినీత,అనంత చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ పద్మ,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్

చింతకొమ్మదిన్నె మేజర్ న్యూస్. : రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా చింతకొమ్మదిన్నె పోలీసులు ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం చింతకొమ్మదిన్నె సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి ఊటుకూరు ఆర్టీఓ కార్యాలయం వద్ద ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీ.ఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, ఆటో నడిపేటప్పుడు యూనిఫామ్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ తప్పనిసరిగా కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవర్ సీటు పక్కన అదనపు సీట్లు ఏర్పాటు చేసి ప్రయాణికులను ఎక్కించుకూడదని హెచ్చరించారు.

మోటార్ వాహనాల చట్టంలోని నిబంధనలు ప్రతి డ్రైవర్ తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీ.ఐ బాల మద్దిలేటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఐ బాలమద్దిలేటి తో పాటు సిబ్బంది పలువురు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



# మాతృశిశు మరణాలను అరికట్టాలి

## - డాక్టర్ ఏ. ఇళయ రాణి



ఖాజీపేట మేజర్ న్యూస్ : మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారంనిర్వహించిన ప్రధానమంత్రి మాతృత్వ సురక్షిత అభియాన్ కార్యక్రమంలో హై రిస్క్ గర్భిణీ స్త్రీలను ముందుగానే గుర్తించి వారికి తగిన వైద్య సేవలు అందించడం ద్వారా మాతృ మరియు శిశు మరణాలను అరికట్టవచ్చని వైద్య అధికారి డాక్టర్ ఏ. ఇళయ రాణి తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గర్భిణీ స్త్రీలందరికీ సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సేవలు అందించాలని ఆమె ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లకు ఆదేశించారు. ముఖ్యంగా కష్టతరమైన గర్భధారణ కేసులను ముందుగానే గుర్తించి 102, 108 అంబులెన్స్ సేవలను వినియోగిస్తూ సరైన బర్త్ ప్లానింగ్ ద్వారా సమయానికి చికిత్స అందించాలన్నారు. వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే నేపథ్యంలో వడదెబ్బపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ లక్షణాలు, జాగ్రత్తలు తెలియజేయాలని చెప్పారు. అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లను విలేజ్ హెల్త్ క్లినిక్‌లు, గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు మరియు ఆరోగ్య కార్యకర్తల వద్ద అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు. అదేవిధంగా రక్తహీనత సమస్యపై ల్యాబ్ టెక్నీషియన్ దుర్గ ప్రసాద్, నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మీకాంతమ్మ పరీక్షలు నిర్వహించి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ ఏ. ఇళయ రాణి, ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, ఆశా నోడల్ ఆఫీసర్ ఈ. అరుణకుమారి, సూపర్వైజర్లు బి. కృష్ణప్రియ, శోభన్ బాబు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దూదేకుల సంఘం సభ్యులు




మైదుకూరు మేజర్ న్యూస్: మైదుకూరు పట్టణ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ హైస్కూల్, బాలికల హైస్కూల్, ఉర్దూ హైస్కూల్ నందు మార్చి 2026 జరుగనున్న పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ప్యాడ్ లు(అట్టలు) పెన్నులు పంపిణీ, దూదేకుల కుల సంఘం సభ్యుల ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహిస్తూ 200 మంది విద్యార్థులకు ఈ సహాయం అందించారు. అనంతరం దూదేకుల సంఘం సభ్యులు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఆందోళన లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూదేకుల సంఘం ప్రెసిడెంట్ మున్నెయ్య, వైస్ ప్రెసిడెంట్ జి.మస్తాన్, ట్రెజరీ టి.దస్తగిరి, పి.పవన్, పి.దస్తగిరి, పి.గిరి, సి. సిద్దయ్య, నాయబ్ రసూల్, భాష (తాళ్ల అంగడి), టి.సాయి, మున్నెయ్య(కండక్టర్),టి. దస్తగిరి, దూదేకుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అన్నిరంగాల్లో మహిళలు రాణిస్తున్నారు

## - విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి ప్రశంసలు

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.ప్రతి ఏడాది మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల సాధికారత,సమాన హక్కులు మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తుచేసుకుంటూ విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశ్వం విద్యాసంస్థల చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు సాగుతూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు.మహిళల అభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు.మహిళలకు విద్య,ఆరోగ్యం మరియు భద్రత కల్పించడం సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమం నందు ప్రిన్సిపల్ డాక్టర్ డి.రమణారెడ్డి,వైస్ ప్రిన్సిపల్ టి.గౌస్ బాషా మరియు వందమంది మహిళా ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ కృష్ణవేణి అధ్యక్షతన నిర్వహించారు.



# పోలీస్ స్టేషన్‌కు చేరిన పది పరీక్ష పేపర్లు...



కలసపాడు మేజర్ న్యూస్ : ఈనెల 16 నుంచి జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్ష పేపర్లు సోమవారం స్థానిక కలసపాడు పోలీస్ స్టేషన్కు చేరాయి వీటిని స్ట్రాంగ్ రూములలో భద్రపరిచామని కలసపాడు ఎస్సై శుభాన్ తెలిపారు కడప నుండి సెట్ 1 పరీక్ష పత్రాలను తీసుకురావడం జరిగిందన్నారు.

# 100% పన్ను వసూలు చేయడమే లక్ష్యం

## - డిడిఓ వెంకట శేషయ్య.



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : పన్ను వసూళ్లతో పంచాయతీ అభివృద్ధి సాధిస్తుందని, కావున ప్రజలందరూ తాము చెల్లించవలసిన పన్నులను తప్పక చెల్లించాలని బద్వేల్ డివిజనల్ అభివృద్ధి అధికారి వెంకట శేషయ్య పేర్కొన్నారు. సోమవారం పోరుమామిళ్ల లో ఆస్తిపన్ను వసూలు ప్రత్యేక డ్రైవ్ ను పరిశీలించారు. ప్రజలతో మాట్లాడి వారితో పన్నులు కట్టించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విధిగా చెల్లించాల్సిన పన్నులను తప్పక చెల్లించాలి అన్నారు. పారిశుద్యం, డ్రైనేజీ, తాగునీటి వంటి వ్యవస్థలను కూడా పంచాయతీ పన్నులతో అభివృద్ధి చేసుకొనవచ్చును. సిబ్బంది జీతభత్యాలు కూడా పన్నులే ప్రధాన ఆదాయం అన్నారు. ఇప్పటికీ పోరుమామిళ్ల పంచాయతీలో 60 శాతం పన్నులను వసూలు చేశామని చెప్పారు. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ 15వ తేదీ లోపు 100% పన్నులను వసూలు చేయాలని లక్ష్యం విధించారని, అందుకు అనుగుణంగా ప్రణాళికతో ముందుకుసాగుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఇన్చార్జి ఈ ఓ ఖాసిం పీరా తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో క్రీడా విజేతలకు బహుమతుల ప్రదానం

### – హాజరైన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి నిర్వహించిన క్రీడాపోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.సోమవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమేష్,నర్సింగ్ సూపరింటెండెంట్ మంజుల ఆధ్వర్యంలో ఈ బహుమతుల ప్రధానోత్సవం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం రోగుల ఆరోగ్య పరిరక్షణలో బిజీగా ఉండే సిబ్బందికి మానసిక ప్రశాంతత,ఉల్లాసం కలిగించేందుకు ఈ క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు.కబడ్డీ,షటిల్,త్రోబాల్,షాట్ పుట్ వంటి శారీరక దారుఢ్య క్రీడలు, మ్యూజికల్ చెయిర్స్,లెమన్ అండ్ స్పూన్,స్పీడ్ వాక్ వంటి సరదా పోటీలు నిర్వహించామన్నారు. ఇందులో విజేతలతోపాటు పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. నిరంతర పనిఒత్తిడిలో ఉండే తమకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చాయని మహిళా సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది , ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఏసి అధ్యక్షులు ఆలపర్తిని ఘనంగా సత్కారించిన ఎన్జిఓ సంఘం



రాజంపేట రూరల్ మేజర్ న్యూస్ : రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలలో జేఏసీ కమిటీల ఏర్పాటులో భాగంగా జిల్లా జేఏసీని ఏర్పాటు చేసి జిల్లా ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులుగా బలపనూరు శ్రీనివాసులును జేఏసీ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు శుక్రవారం మొట్టమొదటిసారిగా జేఏసీ అధ్యక్షులు బాధ్యతలు తీసుకున్నక మొట్టమొదటిసారిగా రాజంపేటకు ఎన్జిఓ అసోసియేషన్ కార్యాలయానికి విచ్చేసిన శుభసందర్బంగా అధ్యక్షులుశ్రీనివాసులను ఎన్జిఓ అధ్యక్ష,కార్యదర్శి, కార్యవర్గసభ్యులు ఘనంగాసత్కారించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరుసంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల అలపర్తి విద్యాసాగర్ జేఏసీ అధ్యక్షులు ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ డివి రమణ ఆధ్వర్యంలో రాయితీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వంతో సామరహస్యంగా పరిష్కరించుకునేందుకు కృషిచేస్తామన్నారు. ఐ ఆర్,జిపిఎఫ్, సరెండర్ లీవ్ ల బకాయిలను రాష్ట్ర జేఏసీ అధ్యక్షుల వాగ్దానం మేరకు నెరవేరుతాయన్నారు. ముఖ్యమంత్రిని ఒప్పించి 12వ పిఆర్సీ 30% ఇప్పించడానికి రాష్ట్ర జేఏసీ అధ్యక్షులు కృషి చేస్తున్నారన్నారు. ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు యం.వరదయ్య కార్యదర్శి,విజయ్ కృష్ణ, సారధ్యంలో సాధించుకుంటామన్నారు..ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బి. శ్రీనివాసరాజు,జిల్లా రైల్వే కోడూరు అధ్యక్షుడు పి.ఓబులేశు, సంయుక్త కార్యదర్శి పద్మనాభరావు,తాలూకా అసోసియట్ అధ్యక్షులు,ఎన్ హరిప్రసాద్ బాబు,వైస్ ప్రెసిడెంట్ కెబిటివి నాయుడు, సంయుక్త కార్యదర్శి టి.వెంకటసుబ్బయ్య, బి.మణి తదితరులు పాల్గొన్నారు.

# పిజిఆర్ఎస్ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

## – జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశం

మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : మదనపల్లి కలెక్టరేట్లోని కోర్టు హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం,పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి,ఏడి సర్వే భరత్ కుమార్,జిఎస్ డబ్ల్యూఎస్ లక్ష్మీపతి ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను పెండింగ్ ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు.జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని,ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు.అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని,పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు.జిల్లా అధికారులు వారి



పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన మండలాలను,( గామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు.జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పనిచేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ప్రజల నుండి 306 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఎం.ప్రభాకర్,వేంపల్లి గ్రామం మదనపల్లి మండలం సర్వే నంబర్ (124-2) విస్తీర్ణం సెంట్లలో (0.62) గత 3 సంవత్సరాల పరిష్కారం కానీ తన భూ సమస్య పరిష్కరించబడిందని ఆనందం వ్యక్తం చేశారు.తన సమస్యను త్వరగా పరిష్కరించి వన్ బి (1బి)ను అందించినందుకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి,కృతజ్ఞతలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు. .అదేవిధంగా వేంపల్లి గ్రామానికి చెందిన వై.అమరావతమ్మ సర్వే నెంబర్ (1579/బి),విస్తీర్ణం సెంట్లలో (1.62) సుమారు (6 సంవత్సరాలు) నుండి పరిష్కారం కానీ తన భూమి స్వరూపం సవరణ సమస్యను త్వరగా పరిష్కరించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా,మండల స్థాయి అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి..

## – కేసీకి ఏప్రిల్ 15 వరకు నీరు ఇవ్వాలి – ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి –ఎంపీడీవో సుబ్బారెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలోని అన్ని గ్రామాల్లో మంచినీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో సభా భవనంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ జయచంద్రారెడ్డి మాట్లాడుతూ మండలంలో సమస్యలు లేకుండా పరిష్కరించాలని, త్రాగునీటి సమస్య ఏ గ్రామంలో కూడా ఉండకూడదని కోరారు. సమస్యలు పెద్దవి అయితే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి గ్రామాలలో త్రాగు నీటిని పరిష్కరిస్తామన్నారు. కొందరు సభ్యులు గత సంవత్సరం మే నెల వరకు కేసీ కెనాల్ కు నీరు వచ్చాయని, అందువల్ల ఈ సంవత్సరం కూడా ఎక్కువగా వరి పంట సాగు చేశామని ఏప్రిల్ 15 వరకు నీరు వచ్చేటట్లు చూడాలని అధికారులకు తెలియజేశారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని జెఈ జమాలుద్దీన్ తెలిపారు. ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ రెండో తేదీతో ముగియనుండడంతో సర్పంచ్



లు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. మీరందరూ ఐదేళ్లపాటు చేసిన కృషికి అభినందిస్తున్నామని, మీరు మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు. డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్ 2027 కు సంబంధించి జన గణన జరుగుతుందని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన సూచించారు. అలాగే మండలంలో 37 చౌక దుకాణాలు ద్వారా ప్రజలకు బియ్యం ,నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ పరిపాలన అధికారి గొసుల వీరారెడ్డి,మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి , ఉద్యాన అధికారి రామకృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శివకుమార్, పంచాయతీరాజ్ ఏఈ సుబ్రహ్మణ్యం, విద్యుత్ శాఖ ఏఈ రాజ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి రమణయ్య, పశువైద్యాధికారి రవీంద్రారెడ్డి, ఉపాధి హామీ ఎపిఓ లక్ష్మీనారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి, సౌజన్య, కళావతి, హౌసింగ్ డిఈఈ రమేష్ బాబు,ఇందిరా క్రాంతి సీసీ అమర్నాథ్ రెడ్డి , మండల ఆరోగ్య విస్తరణాధికారి రాజగోపాల్, మండల ప్రాథమిక వ్యవసాయ సహకార చైర్మన్ పోలు రామమోహన్ రెడ్డి , మండలంలోని ఎంపీటీసీలు , సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ టీకా పంపిణీ

నందలూరు మేజర్ న్యూస్: మన దేశం లో ఆడవారికి వచ్చే క్యాన్సర్స్ లో రెండవ స్థానంలో ఈ సర్విక్స్ క్యాన్సర్ ఉంది. అయితే ఇప్పటి వరకు ప్రైవేటులో మాత్రమే అందుబాటులో ఉండే +ఘతీఝంఅశ్రీ టీకా (ఒక్కటి సుమారు రూ.10000/- ) ను కేంద్ర ప్రభుత్వం మన ఆడ పిల్లల ఆరోగ్య భవిష్యత్తు కొరకు ఉచితంగా అందచేస్తుంది. 14వ సంవత్సరంలో మాత్రం ఉండే ప్రతీ అమ్మాయి అర్హురాలు. మన నందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ గురువారం -12 వ తేదీ నుండి ప్రతి పని రోజు అందుబాటులో ఉంటుంది. మండలం లోని మొత్తం 400 మందికి పైగా 14 సం" ఆడ పిల్లలకు టీకా వేయడానికి సంసిద్ధం.దీని గురించి ప్రజలకు ఎటువంటి అపోహలు, అనుమానాలు ఉన్నా ప్రభుత్వ వైద్యశాల లో సంప్రదించగలరు. దీనితో ఎటువంటి దుష్ప్రభావం వుండదని, అర్హులందరూ నిశ్చింతగా ఈ టీకాను వేయించుకోవొచ్చు అని డాక్టర్.శరత్ కమల్ డాక్టర్ కార్తీక్ విశ్వనాథ్




తెలియచేస్తున్నారు. టికాను వేయిద్దాం – క్యాన్సర్ను జయిద్దాం అని ముందుకు పోద్దాం అని అన్నారు.

## మున్సిపల్ ట్రాక్టరుని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

### - ఇరువురికి స్వల్ప గాయాలు : తప్పిన ముప్పు



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం, బి.కొత్తకోట పట్టణం నుండి సోమవారం సాయంత్రం 4:45 గంటలకు కొత్త ఉడియకి 30 మంది విద్యార్థులు,6 మంది ప్రయాణికులతో బయలుదేరిన ఆర్టీసీ బస్సు (ఏపీ 21జెడ్ 0349) దేగానిపల్లి దాటిన తర్వాత తన ఎదురుగా వెళ్తున్న బి.కొత్తకోట నగర పంచాయతీ చెత్తను తీసుకొని వెళ్తున్న ట్రాక్టరుని బస్సు డ్రైవర్ దారి ఇవ్వమని హారన్ కొట్టగా ట్రాక్టర్ డ్రైవర్ రామాంజనేయులు బస్సుకు దారి ఇవ్వడానికి రోడ్డుకు ఎడం వైపుకు రావడంతో బస్సు ముందుకు వెళ్ళింది..రోడ్డుకు ఎడమవైపుకు వెళ్లిన ట్రాక్టర్ డ్రైవర్ వెంటనే కుడివైపుకు రావడంతో బస్సు డ్రైవరు ట్రాక్టరుని తప్పించే క్రమంలో రోడ్డు కుడివైపున ఉన్న సుమారు మూడుఅడుగుల లోతు ఉన్న కాలువలో బస్సును దింపడం జరిగింది.ఈ ప్రమాదంలో కోనప్ప (50),విద్యార్థులు శశాంక్ (9),వర్షిణి (10),జస్వంత్ (10) కొత్త ఉడియం గాయపడ్డారు.ముగ్గురు విద్యార్థులలో వర్షిణి,జస్వంత్ లకు స్వల్పగాయాలయ్యాయి.శశాంక్ అనే విద్యార్థికి కుడికాలు ఫ్రాక్చర్ కావడంతో సదరు విద్యార్థిని మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం తరలించారు.ప్రయాణికుడు కోనప్పకు కూడా కుడికాలు ఫ్రాక్చర్ అవడంతో ఆయనను మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు.ఇద్దరు విద్యార్థులు స్వల్ప గాయాలతో బి.కొత్తకోట సీ.హెచ్.సి నందు చికిత్స అందిస్తున్నారు.ఇదిలా ఉండగా బి.కొత్తకోట నగర పంచాయతీలో ఔట్సోర్సింగ్ కింద డ్రైవర్లు లేకపోవడం నగర పంచాయతీ పారిశుధ్య కార్మికునే డ్రైవర్లుగా పంపుతున్నారు.స్వీపర్లను వాటర్ మాన్ లాగా నియమించడం ఎవరి ఇష్టానుసారంగా పరిపాలన సాగుతోందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు.అనుభవం లేని వారిని డ్రైవర్లుగా పంపడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికారుల ఇష్టానుసారంగా వ్యవహరించడం,ముఖ్యంగా కోరం లేకపోవడం స్థానిక ఎన్నికలు జరుగకపోవడం కూడా కారణమని పలువురు ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

## టమోటో రైతుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

### - జిల్లా కలెక్టరుకి భారతీయ జనతా పార్టీ నేతల వినతి

మదనపల్లె,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టమోటో రైతుల సమస్యలను అన్నమయ్య జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమంలో మదనపల్లె,పరిసర ప్రాంతాల్లో టొమోటో పంట సాగుచేస్తున్న రైతులు చాలా మంది ఉన్నారని తెలిపారు.ప్రస్తుతం టొమోటో సాగు కోసం ఉపయోగించే మల్చింగ్ పేపర్ కొంత మంది డీలర్లు అనధికారంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. తక్కువ ధరకు లభించాల్సిన ఈ కవర్లను ఎక్కువ ధరలకు అమ్మడం వల్ల రైతులపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతోందన్నారు.ఇందులో ఒక యూనిట్ ధర రూ.2200 రూపాయలు ఉంటే దానికి రేటు పెంచి రూ.3200 వరకు అమ్ము తున్నారని తెలిపారు.దీనివల్ల రైతుకు ఒక ఎకరాకు సుమారు రూ.6వేల రూపాయలు అధిక భారం పడుతోందని ఇలాంటి పరిస్థితుల్లో రైతులు పంటలను సాగుచేసి,మార్కెట్‌కు పంపడం కూడా కష్టమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.కొంతమంది డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరలను పట్టించుకోకుండా తమ ఇష్టానుసారం ధరలు పెంచి విక్రయిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్ర బిజెపి పిలుపు మేరకు నీటి కాలుష్యం మీద ప్లాస్టిక్ కవర్లు ప్రభావం వలన కలిగే నష్టాలు,ఆరోగ్యంపైన తగుచర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరుని వారు కోరడం జరిగింది.మదనపల్లెలో బుగ్గ కాలువ నందు గల పురాతన ఆలయాన్ని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు గుడిని ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు.భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి వాటిని పరిష్కరించవలసిందిగా కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్య దర్శులు ఎల్లంపల్లి ప్రశాంత్,పులి నరేంద్ర కుమార్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల కృష్ణమూర్తి,గోపాల్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు బర్నేపల్లి రవికుమార్,డాక్టర్ జి.అజ్మతుల్లా ఖాన్,పూల నాగరాజు,ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నాయక్,నాగరాజు,పట్టణ అధ్యక్షులు మఠం కిరణ్ కుమార్,యువ నాయకులు కోసూరి భవానిలు పాల్గొన్నారు.



## వైయస్ జగన్‌పై కాలకూట విషం చిమ్మేందుకు ఆర్కే తాపత్రయం..

### - జగన్ కొత్తగా గుడులకు వెళ్లినట్లు చిత్రీకరించేందుకు ఆర్కే పడరాని పాట్లు.

### - జీవో 746, 747 లను రద్దు చేస్తామన్న చంద్రబాబుపై వీకెండ్ బై ఆర్కేలో చెప్పండి

### - ఆంధ్రజ్యోతి రాధాకృష్ణపై వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం ఫైర్

చెన్నూరు మేజర్ న్యూస్ : వైయస్ జగన్ చిన్నప్పటినుండే గుళ్ళు,గోపురాలకు తిరుగుతున్నప్పటికీ గుళ్ళు, గోపురాలకు ఎవరు చందాలు అడిగినా ఇస్తున్నప్పటికీ, ముఖ్యంగా పులివెందుల నియోజకవర్గంలోని హిందూ దేవాలయాలనన్నిటిని వై.ఎస్ కుటుంబీకులే ప్రారంభిస్తూ హిందుత్వాన్ని నూరు శాతం గౌరవిస్తున్నప్పటికీ వైయస్ జగన్ ఇంత హఠాత్తుగా గుళ్ళు, గోపురాలు పట్టుకుని తిరుగుతున్నారంటూ వైయస్ జగన్ పై ఆంధ్రజ్యోతి ఎండి వేమూరి రాధాకృష్ణ కాలకూటమి విషం చిమ్ముతూ హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించేందుకు వీకెండ్ బై ఆర్కేలో పడరాని పాట్లు పడడం చూసి యావత్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి, కమలాపురం నియోజకవర్గ పరిశీలకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఫైర్ అయ్యారు. చెన్నూరులోని వైఎస్ఆర్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి స్వగృహంలో సోమవారం సాయంత్రం రెడ్యశీ విలేకరులతో మాట్లాడుతూ జగన్ గుళ్లకు వెళుతుంటే ఆర్కేకు ఎందుకు బాధ? ఎందుకు నీచ ప్రచారం? చింతామణి శ్రీరంగనీతులు అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చంద్రబాబు చర్చిలకు, మసీదులకు వెళుతుంటే నారావారి బైబిల్ సూక్తి ముక్తావళి,మసీదులకు వెళ్ళడం ఆర్కేకు కనిపించదా? వినిపించదా? ఎందుకంత భయం అంటూ ఆయన ధ్వజమెత్తారు.తిరుమల వెంకన్నకు చెందిన ఏడుకొండలను గుర్తించేందుకు 350 కిలోమీటర్ల పరిధిని అధికారికంగా ప్రకటించి జీవో 746 ను అన్యమత ప్రార్థనలను టిటిడిలోను ఇతర 19అతి ముఖ్య హిందూ దేవాలయాల్లో జరగకుండా జీవో 747ను కూడా ఇచ్చింది దివంగత ముఖ్యమంత్రి డా.వైయస్ రాజశేఖర్ రెడ్డినే అన్న విషయం జగద్విదితమేనన్నారు.కానీ అవేవీ ఎవరికి తెలియనట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఇప్పటికీ వైయస్ రాజశేఖర్ రెడ్డిపై విషం చిమ్ముతూనే ఉన్నారని,ఇది వారి నీచరాజకీయానికి పరాకాష్ట అని ఆయన ఎద్దేవా చేశారు. 2009లో ఎన్నికల సమయంలో జీవో 746,747లను రద్దు చేస్తామని క్రిస్టియన్ సభలో చంద్రబాబు చెప్పిన విషయాన్ని హిందూసమాజం,ప్రతి హిందువూ మరువడన్నారు.దీనిపై ప్రపంచ హిందులంతా చంద్రబాబుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు.



అయినప్పటికీ జీవోలు రద్దు చేస్తామన్న చంద్రబాబుపై,నారావారి బైబిల్ సూక్తముక్తావళి వల్లే వేసిన విషయాలను వీకెండ్ బై ఆర్కేలో కొత్త పలుకు..! లో ఆర్కే ప్రస్తావించకుండా వైయస్ జగన్ పై విషం చిమ్మడం మొగుణ్ణి కొట్టి మొగసాల ఎక్కినట్లుందని, దయ్యాలు వేదాలు వల్లించేట్లు ఉందన్నారు.ఎవరెన్ని కుట్రలు చేసినా ఎల్లోమీడియా విషప్రచారం చేసినా ఎన్ని కుయుక్తులు పన్నినా,కాలకూట విషం చిమ్మినా,వైయస్ కుటుంబాన్ని హిందూ వ్యతిరేకిగా చిత్రీకరించినా ఏవొక్క హిందువు నమ్మరని ఇది పగటికలేనని ఆయన విశదీకరిస్తూ ఇప్పటికైనా వైయస్సార్ కుటుంబంపై నీచప్రచారాలు మానుకోకపోతే వీరికి హిందువులు అందరూ ఏకమై బుద్ధి చెప్పడం ఖాయమని రెడ్యశీ తీవ్రంగా హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి, చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,కొండపేట సర్పంచ్ తుంగ చంద్రశేఖర్ యాదవ్,వైఎస్ఆర్సిపి జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్,వైఎస్ఆర్సిపి మండల బిసి సెల్ అధ్యక్షుడు,సింగల్ విండో మాజీ అధ్యక్షుడు అల్లి శ్రీరామ్మూర్తి,వైఎస్ఆర్సిపి మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ హజ్రత్ బాషా,వైఎస్ఆర్సిపి నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు చిలేఖాంపల్లి ద్వారకనాథ్ రెడ్డి,వైఎస్ఆర్సిపి యువజన విభాగం ఉపాధ్యక్షుడు పాతకుంట కార్తీక్ రెడ్డి,వైఎస్ఆర్సిపి నేత వెంకటనారిగారి వెంకటసుబ్బారెడ్డి తదితర వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరగా దోబీ ఘాట్లను అందుబాటులోకి తీసుకురావాలి

### - రజకుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి

### - మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వినతి

మదనపల్లె,మేజర్ న్యూస్ : రజకుల సమస్యలను పరిష్కరిం చడంలో మరింత ప్రధాన్యత ఇవ్వాలని కోరుతూ రాష్ట్ర రజక సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షులు మరియు మదనపల్లి నియోజక వర్గం బిసి సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్యతో కలసి రజక సంఘం నాయకులు ముదిమడుగు రామ్మూర్తి,కలిచర్ల రామ్మూర్తి,సారధిలు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు.సోమవారం మదనపల్లె టమోటో మార్కెట్ యార్డ్ నందు జరిగిన 15 కిలోల క్రెట్స్ పంపిణి కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరు కాగా ఆయన ఘనంగా స్వాగతం పలికి శాలువా, పూలమాలతో సన్మానించారు.అలాగే రజలకు జీవనోపాధికి సంబందించిన దోబీ ఘాట్స్ మంజూరు చేయడంలోను మరియు వాటి నిర్మాణంలోను తీవ్ర జాప్యం జరుగుతోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఇందులో భాగంగా బికే పల్లి,అమ్మచెరువుతోపాటు, పలు ప్రాంతాల్లో పెండింగులో వున్నా దోబి ఘాట్స్ నిర్మాణంలో పనులు త్వరగా ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.రజకుల కులవృత్తిని కొనసాగిస్తూ,జీవనం సాగించడానికి వీలుగా,ప్రస్తుతం ఉన్న దోబి ఘాట్లలో సమస్యలను పరిష్కరించి,మౌలిక సదుపాయాలను కల్పించడంతోపాటు వర్క్ షెడ్లను మంజూరు చేయడంతోపాటు అదనంగా మరికొన్ని దోబీ ఘాట్లు మంజూరు చేసి వాటి త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రజక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# శనగ పంట గిట్టుబాటు ధర లేక 25 లక్షల క్వింటాళ్ల శనగలు గిడ్డంగుల్లో మగ్గుతున్నాయి

### – జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు అశోక్ కుమార్ రెడ్డి



**బద్వేల్ మేజర్ న్యూస్** : జిల్లాలో శనగ పంట గిట్టుబాటు ధర లేక దాదాపుగా25 లక్షల క్వింటాళ్ల శనగలు గిడ్డం గుల్లో మగ్గుతున్నాయిఅనిజిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుఅశోక్ కుమార్ రెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా కి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకడప జిల్లాలోని శనగ రైతులు గత రెండు సంవత్సరాలుగా పండించిన శనగ పంటను గిట్టుబాటు ధర లేక పోవడంతో అమ్ముకోలేక శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచిన పరిస్థితి ఉంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 లక్షల క్వింటాళ్ల శనగలు గిడ్డంగుల్లో నిల్వగా ఉన్నాయిఅనిఈ సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కడప జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా రైతుల తరపున జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులుఅశోక్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం కొత్తగా వచ్చిన శనగ పంటను మాత్రమే మార్క్‌ఫెడ్ వారు కనీస మద్దతు ధర రూ.5,875/- కు కొనుగోలు చేస్తున్నారు. గత రెండు సంవత్స రాలుగా గిడ్డంగుల్లో నిల్వగా ఉన్న శనగలను కూడా రూ.1,000/- నష్టపరిహారం కలిపి రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయ వలసిందిగా ఈ సందర్భంగా జిల్లాఅధికారికి తెలిపారు.అదేవిధంగా గిడ్డంగుల్లో నిల్వ ఉన్న తెల్ల శనగ (ఖాూఖ-2 వేరైటీ)నురూ.7,500/-ధరకు కొనుగోలు చేసి శనగరైతులనుఆదుకోవలసిందిగాఆయన తెలిపారు

# నగర పంచాయతీ అభివృద్ధికి ఆదాయ వనరులు పెంచాలి

### – ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డి

కమలాపురం మేజర్ న్యూస్ : నగర పంచాయతీ అభివృద్ధికి అందుబాటులో ఉన్న ఆదాయా వనరులు పెంచేందుకు సిబ్బంది కృషి చేయాలని ఎమ్మెల్యే పూత్తా,కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మార్పురి, మేరీ అధ్యక్షతన నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కౌన్సిల్ లో 9 అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం నగర పంచాయతీకి నిధులు కొరత ఉందని నగర పంచాయతీ అభివృద్ధి పథంలో నడవాలంటే నిధులు ఎంతో అవసరమని అలాంటి ఆర్థిక నిధులను పెంపొందించేందుకు అందుబాటులో ఉన్న వనరులను ఉపయోగించుకోవాలన్నారు. క్రమం తప్పకుండా అన్ని రకాల పన్నులు వసూలు చేయాలన్నారు. నగర పంచాయతీలో ఏ అభివృద్ధి పనులు చేపట్టాలన్న ఆర్థిక నిధులు అవసరమని మనకు ప్రధానమైనవి ఇంటి పన్ను,వాటర్ పన్ను, అదేవిధంగా ప్రభుత్వ కార్యాల సంబంధించిన పనులు అన్ని పనులను తప్పక వసూలు చేయాలన్నారు. అన్ని వార్డులలో సిసి రోడ్లు నిర్మాణం చేపడతామని ఇప్పటికే దాదాపుగా 60% సిసి రోడ్లు వేశామని ఇంకా ఏ వార్డులో సిసి రోడ్లు అవసరమో గుర్తించి ప్రణాళికలు సిద్ధం చేస్తే అందుకు అనుగుణంగా నిధులు తెప్పించేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఏ అవసరమైన ఏ సమస్య వచ్చిన పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యిస్తుందని సంక్షేమంతో పాటు అభివృద్ధి ముఖ్యమైన ని అందుకు అనుగుణంగా నగర పంచాయతీని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. నగర పంచాయతీ పరిధిలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను కూడా త్వరలో చేపడతామన్నారు అదేవిధంగా బీడీ కాలనీ ఆక్సా నగర్ సొసైటీ కాలనీ ఇంకా ఎక్కడెక్కడ అవసరమో సిసి రోడ్లకు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్నామన్నారు. నగర పంచాయతీలో సిబ్బంది కొరత ఉన్న విషయం తెలుసుకొని తీర్చేందుకు అనువైన మార్గాలను చూడాలన్నారు. నూతనంగా సిబ్బందిని నియమిస్తే అందుకు అవసరమైన జీతాలు ఇతర రూపంలో ఆర్థిక భారం పడుతుందని ఆ భారాన్ని భరించేందుకు నగర పంచాయతీలో అవసరమైన నిధులు లేవని నిధులు సమృద్ధిగా ఉంటే సిబ్బందిని కొత్తగా నిర్మించినందుకు అవకాశం




ఉంటుందన్నారు. నగర పంచాయతీ పరిధిలో దాదాపు 20% ఇండ్లకు ఇంకా హౌస్ వర్డ్ మ్యాపింగ్ కాలేదని దానివలన ఇంటి పన్ను కట్టేందుకు అవకాశం లేదని కౌన్సిలర్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఎందుకు ఇంతవరకు హౌస్ వైరింగ్ చేయలేదని వెంటనే వారికి కూడా హౌస్ వైరింగ్ చేసి పన్నులు కట్టె విధంగా చూడాలన్నారు అదేవిధంగా కొంతమంది ప్రజలు తమ పెద్దల పేరు మీద ఇంటిపను వారు చనిపోయారని వారి వారసులమైన మా పేరుమీద ఇంటి పన్ను ఇవంటే అవకాశం లేదంటూ నగర పంచాయతీ సిబ్బంది తెలుపుతున్నారని మేము ఇంటి పన్నులు చెల్లిస్తున్నాము. ఇంటి పన్ను పేరు మార్పు చేయాలని కార్యాలయానికి వెళితే అందుకు అవసరమైన డాక్యుమెంట్లు తెమ్మంటున్నారని గ్రామ కంటానికి మా పూర్వీకులు ఆస్తికి ఎలా డాక్యుమెంట్లు వస్తాయని కావున మా పేరు మీద ఇంటి పన్ను వచ్చే విధంగా చూడాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు వెంటనే ఈ సమస్యను కూడా పరిష్కరించాలని నగర పంచాయతీ అధికారులకు తెలిపారు అదేవిధంగా పట్టణంలో సీసీ రోడ్లు, తాగునీరు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులతో పాటు ప్రజలకు అందాల్సిన పరిహారాలపై తీర్మానాలు చేశారు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధుల కొరత నేపథ్యంలో నగర పంచాయతీకి ఆదాయ వనరులపై చర్చించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ అలీ ఖాన్ తో పాటు పలు విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కోడూరులో ఏపీ జెఏసి చైర్మన్‌గా ఓబులేసు ఎన్నిక




రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ : రైల్వే కోడూరులోని సోమవారం జరిగిన ఎన్జీవో హోంలో ఏపీ జేఏసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి జిల్లా రైల్వే కోడూరు జేఏసీ చైర్మన్ గా ఓబులేసు ని పునర్మించారు. ఏపీ ఎన్జీవో అధ్యక్షులు పి. ఓబులేసును తిరిగి జేఏసీ చైర్మన్‌గా ఎన్నుకున్నారు. కె. ఫణీంద్ర ప్రసాద్ యాదవ్‌ను సెక్రటరీ జనరల్‌గా, డి. హరినాథ్‌ను ట్రెజరర్‌గా, పి. బాలసుబ్రహ్మణ్యం, ప. శంకరయ్య, కే. రవిశంకర్‌లను కో-చైర్మన్‌లుగా నియమించబడ్డారు.అదే విధంగా వైస్ చైర్మన్‌లుగా ఎన్. మనోహర్, సూర్య, జి. సుబ్బరాయుడు, సిహెచ్. చంద్రశేఖర్, అస్లాంలను ఎన్నుకున్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారి పై కేసులు నమోదు



కడప క్రైమ్ మేజర్ న్యూస్ : ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పీ నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. సోమవారం కడప జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 273 కేసులు నమోదు చేసి, రూ. 64,710 జరిమానా విధించడం జరిగిందని ఎస్.పీ తెలిపారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రైతుల నుంచి భూములను బలవంతంగా సేకరిస్తే సహించం

### – సీపీఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ స్పష్టం

కురబలకోట,మేజర్ న్యూస్ : తంబళ్లపల్లి నియోజకవర్గం,కుక్కరాజుపల్లెలో సోమవారం పార్క్ కోసం భూములు కోల్పోతున్న రైతులతో సీపీఐ నాయకులు కృష్ణప్ప,సాంబశివ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాలను ఇవ్వడానికి అంగీకరించకపోయినా వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా అధికారులు ఒత్తిడి తేవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని తెలిపారు.రైతుల జీవనాధారం భూమి అని,వారి సమ్మతి లేకుండా భూములు తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు.2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతుల అభిప్రాయాలు తీసుకోవడం,గ్రామసభ నిర్వహించడం,సరైన నష్టపరిహారం మరియు పునరావాసం కల్పించడం తప్పనిసరని,కానీ కుక్కరాజుపల్లి గ్రామంలో ఈ నిబంధనలు పాటించకుండా భూసేకరణకు ప్రయత్నించడం రైతుల హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు.రైతులు భూములు ఇవ్వడానికి అంగీకరించని పరిస్థితిలో ప్రభుత్వం బలవంతపు భూసేకరణ ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది.రైతుల అభిప్రాయాలను గౌరవించి,వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ సమావేశంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

